
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 23 | సంచిక : 287 | ది. 23-1-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం

- విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటును పరిశీలించండి
- మూలపేటలో పెట్టుబడులకు పెట్రోనాస్ సంస్థకు ఆహ్వానం
- దావోస్ వేదికగా ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- పెప్సికో ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి చర్చలు









**దావోస్,జనవరి 22 (వార్తాప్రభ) :** సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్య మంత్రి కోరారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు.

**గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు :** క్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు..** పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

**పెప్సీకో అధిపతులతో సమావేశం..** పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సీకో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి....స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపికి రావాలని వారిని ఆహ్వానించారు.

## చారిత్రాత్మకమైన కేసులు, తీర్పులకు కేంద్రం
## ది రాజమండ్రి బార్ అసోసియేషన్

- అద్భుతంగా వాదించే ప్రతిభగల న్యాయవాదులున్న ది రాజమండ్రి బార్ అసోసియేషన్ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్న మంత్రి కందుల దుర్గేష్







**రాజమహేంద్రవరం,జనవరి 22 (వార్తాప్రభ) :** చారిత్రాత్మకమైన కేసులు, తీర్పులతో, అద్భుతంగా వాదించే ప్రతిభగల న్యాయవాదులతో దేశంలోనే ప్రత్యేకత ఉన్న అసోసియేషన్ గా రాజమండ్రి బార్ అసోసియేషన్ కు పేరుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం జిల్లా కోర్టు, బార్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ది రాజమండ్రి బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా ఘన సన్మానం అందుకున్నారు. రాజకీయాలకు అతీతంగా స్థానికంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారిని సన్మానించడం, అభినందించడం తద్వారా వారి నుండి అవసరమైన సపోర్ట్ ను బార్ అసోసియేషన్ కే కాకుండా సమాజానికి అందించాలన్న సదుద్దేశంతో అభినందన సభ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.దేశంలోనే ప్రత్యేకతను సొంతం చేసుకున్న ది రాజమండ్రి బార్ అసోసియేషన్ శతాదిక వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమన్నారు.రాజమండ్రి బార్ అసోసియేషన్ ఎన్నికలకు కూడా ప్రత్యేకత ఉందని తెలుపుతూ సాధారణ ఎన్నికల మాదిరి ఇక్కడ ఎన్నికలు జరగడం విశేషమన్నారు. ది రాజమండ్రి బార్ అసోసియేషన్ కు సుదీర్ఘ వసంతాల చరిత్ర ఉందన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్, స్థానిక శాసన సభ్యులతో చర్చించి బార్ అసోసియేషన్ లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తమ వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తామని, కచ్చితమైన ఫలితం లభించే విధంగా కృషి చేస్తామన్నారు. వృత్తులు వేరు మినహాయించి మిగతా అంతా స్థానికంగా అందరం కలిసి నడిచిన నేపథ్యమని గత స్మృతులను మంత్రి గుర్తుచేస్తూ తమ అనుబంధమే సమస్యలు పరిష్కారానికి, సహకరించేందుకు దోహదపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ తో చర్చించి ప్రత్యేకమైన శ్రద్ధతో బార్ అసోసియేషన్ భవన నిర్మాణం చేపడతామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) మీటింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోక్సో కోర్టు, ఇతరత్రా కోర్టుల అంశాన్నికేబినెట్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత సమస్యలు పరిష్కరించేందుకు సహకరిస్తానన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేసేందుకు ఏర్పాటయ్యే కమిటీతో కలిసి ముందుకు సాగి నిరంతం పనిచేస్తామన్నారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ లోకి వస్తుంటే గోడలపై ఉన్న ఫోటోలు చూశానని, వాటిని చూస్తుంటే ఎంతో మంది లబ్ధప్రతిష్టులైన వ్యక్తులు న్యాయవాదులుగా రాణించారని, అందులో తన మిత్రులు కూడా ఉన్నారని గుర్తుచేసుకున్నారు. టంగుటూరు ప్రకాశం పంతులు లాంటి స్వాతంత్ర్య సమయోధులు నడయాడిన ప్రాంతం ఇది అని, ఇక్కడ ఎంతో మంది న్యాయవాదులు సామాన్య ప్రజానీకానికి న్యాయం చేసిన వారని, వారి ఫోటోలు చూస్తుంటే గర్వంగా ఉందని, ఒళ్లు గగుర్పొడుస్తుంద న్నారు. ఈ సందర్భంగా నేపథ్యాన్ని వివరిస్తూ హెడ్ క్వార్టర్ లో ఉండాల్సిన జిల్లా కోర్టు మొదటి నుండి రాజమండ్రిలోనే ఉండటంతో న్యాయ సంబంధమైన విషయాల్లో రాజమండ్రికి తొలి నుంచి ప్రత్యేకత ఉందన్నారు. ఒకప్పుడు రాజమండ్రిని గోదావరి జిల్లా అని పిలిచేవారని గుర్తుచేస్తూ ఉభయగోదావరి జిల్లాలు అనే పేరు ఏర్పడక ముందు గోదావరి జిల్లాలు కలిసి ఉన్న ప్రాంతంగా రాజమండ్రికి పేరుండేదని ఈ క్రమంలోనే ఇక్కడ కోర్టులు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం వీటికి శతాదిక వసంతాల చరిత్ర ఏర్పడిందని మంత్రి దుర్గేష్ వివరించారు. ఒకే ప్రాంతం వాళ్లం కావడంతో ఇక్కడ జరిగే ఏ కార్యక్రమానికి అయినా తమ సహకారం అందించాలన్న ఆలోచన ఉంటుందన్నారు. అభినందన సభ ఏర్పాటు చేసినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరేంద్రనాథ్, కార్యదర్శి రమేష్, సీనియర్ అడ్వకేట్ లు కోన సుబ్బారావు, సీహెచ్ ప్రభాకర్, అడ్వకేట్లు, లాయర్లు,అసోసియేషన్ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్దాల క్రితం చరిత్ర నేడు తెరపైకి తేవద్దు

- ఆనాడు కళాశాలల్లో సైతం కులగజ్జి దురద గుంటాకు అందరికీ పులిమేవారు
- బైక్ లపై కూడా ""C"" ""k"" స్టిక్కర్లు బండగుర్తులు రాజ్యమేలేవి
- ""C"" అంటే చౌదరి "" k"" అంటే కాపు బృందాలు గా జట్టు జట్టు గా తిరిగేవారు
- నేడు అదే కాపు అదే చౌదరి కూటమి ప్రభుత్వం ఏర్పాటు రాష్ట్ర చరిత్రనే మార్చేసింది
- నేడు కులగజ్జి కార్చిచ్చు రగలకుండా ఆ పాల్చిన బాధ్యత ఆ రెండు కులాలు నాయకులదే బాధ్యత

(యేమినేని వెంకట రమణ)



**విజయవాడ పశ్చిమ,జనవరి 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర చరిత్రలో బంగారు అక్షరాలతో లిఖించే విధంగా రాష్ట్ర పరిపాలనా విధానంలో రికార్డు సృష్టించిన కమ్మ కాపు జోడెడ్ల మధ్య కులచిచ్చు కార్చిచ్చిలా మారకముందే తెదేపా జనసేన పార్టీల అధిష్టానం సకాలంలో స్పందించడం అభినందనీయమే.. రాష్ట్రంలో రెడ్ల పాలన పరంపరకు తిరుగులేని బ్రేక్ వేసిన నందమూరి తారకరామారావు రాజకీయ తెరంగేట్రం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఓ ఉప్పెనలా మారింది. ఎన్టీఆర్ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కూకటి వేర్లతో పీకేయ్యాలని పిలుపు ఇచ్చారు. ఐనా ఆనాడు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్ పి అభ్యర్థి గా పి వి నరసింహారావు కాంగ్రెస్ పార్టీని తరుపున పోటీ చేయగా మన ఆంధ్రుడు ,మనవాడు అంటూ అక్కడ తెదేపా వారిని ఎవ్వరినీ పోటీకి దించలేదు, కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేక నినాదంతో రాజకీయ పార్టీ ని స్థాపించిన ఆ మహా నీయుడు తెలుగోడు అనే ఒక్క అభిమానం చాటుకొని పి వి ని అఖండ మెజార్టీతో గెలిపించిన చరిత్ర మన ఆంధ్రులది. అలాంటి బృహొత్తర నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలకు మేలు చెయ్యాలనే లక్ష్యంగా ఏర్పాడిన ఎన్డీయే కూటమిలో కులాలు కుమ్ములాటలకు తావిచ్చే విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో బాధ్యత గల ప్రజా ప్రతినిధులే దారితప్పి సి ఎమ్ ,డిప్యూటీ సిఎం, పదవులు పై కొన్ని కులస్తుల మనోభావాలు దెబ్బ తినేవిధంగా స్టేట్ మెంట్స్ ఇవ్వడం సరైనది కాదు. ప్రజలు మనోబీష్టం మేరకు పరిపాలన ఓ గాడిలో పెట్టేందుకు అందరూ సహకరించాలే గానీ ""ఆదిలోనే హంసపాదు"" అనే చందంగా కొందరు తమ తమ అభిప్రాయాలను ప్రజలపై రుద్దడం మానుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు సలహా ఇస్తున్నారు. సుమారు నాలుగు దశాబ్దాలుగా క్రితం కళాశాలలో కాపు,కమ్మ కులాల విద్యార్థుల్లో కులగజ్జి ఉన్మాదంలా ఉండేది. ఆనాడు బైక్స్ పై" సి"", ""కే ""అక్షరాలు స్టిక్కర్లు వేసుకునే వారు. ఆ గుర్తులు బట్టి ఎవ్వరు ఏ కులస్తులో ఇట్టే తెలిసి పోయేది. ఆ రెండు కులాలు మధ్య పరస్పర దాడులు జరిగేవి. విద్యార్థులకు పాఠాలు ఎలా చెప్పాలి ఏ స్థాయిలో ఉత్తీర్ణత శాతం పెంచాలనే ఆలోచనలు పక్కన పెట్టి విద్యార్థుల్లో ఈ కులాల కుమ్ములాటలు ఎలా కంట్రోల్ చేయాలో అనే అంశంపై ప్రిన్సిపాల్స్,లెక్చరర్స్ కసరత్తు చేసేవారు. నేడు అదే కులస్తుల కూటమి రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను తిరగరాచాయి. అంటే పరిస్థితులు ఎప్పుడూ ఓకేలా వుండవనేది ఈ ఎన్డీయే కూటమి నిరూపించిందనే చెప్పాలి.ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం నెరవేరనీయకుండా కాపులు పవన్ కళ్యాణ్ కి సిఎమ్ పదవీ ఇవ్వాలని, కమ్మ వారు నారా లోకేష్ కి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని, ఫలానా వారు ఫలానా పదవులు ఇవ్వాలని ఇష్టాసారంగా స్టేట్మెంట్ ఇవ్వడం ఇప్పటికే ఎన్నికల్లో చావు దెబ్బ తిన్న శత్రు రాజకీయ పార్టీ కి ఊపిరి పోయడమే అవుతుంది. కుల రాజకీయ రగడ పక్కన పెట్టి ఏ లక్ష్యం తో ఈ అపూర్వమైన కలయిక జరిగిందో ఆ లక్ష్యం బీటలు బారకుండా ప్రతి ఒక్కరూ సమన్వయం తో ఉండాలని సీనియర్ రాజకీయ నాయకులు సలహా ఇస్తున్నారు.

## వణికిపోతున్న మాజీ సీఎం లు..



**అమరావతి,జనవరి 22 (వార్తాప్రభ) :** సోషల్ మీడియాలో ఓ ఫొటో తెగ వైరల్ గా మారిపోయింది. సదరు ఫొటో చాలా సోషల్ మీడియా ప్లాట్ పామ్ లలో ట్రెండింగ్ లోనే కొనసాగింది.అయినా ఆ ఫొటోలో అంతగా ఏముంది? అంటారా? ఏమీ లేదండి.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, ఎనుముల రేవంత్ రెడ్డిలు కలిసి ఆ ఫొటోలో కనిపించారు. న్యూజిల్యాండ్ నగరం జూరిచ్ ఎయిర్ పోర్టులో తీసిన ఈ ఫొటోల్లో తమ ప్రతినిధి బృందాలతో కలిసి కనిపించిన చంద్రబాబు, రేవంత్ లు.. ఆ తర్వాత ఒకే సోఫాపై పక్కపక్కనే కూర్చుని తేనీరు సేవిస్తూ కాసేపు ముచ్చటించుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ ఎవరి దారిలోవారు వెళ్లిపోయారు. ఆ తర్వాత కూడా వారు ఎవరి పనుల్లో వారు నిమగ్నమైపోయారు. వాస్తవానికి చంద్రబాబు, రేవంత్ ల మధ్య గురుశిష్య బంధం ఉంది. వేరే పార్టీల ద్వారానే రేవంత్ రాజకీయాల్లోకి ప్రవేశించినా.. ఆ తర్వాత టీడీపీలోకి వచ్చాకే ఆయన ఒకింత ఫేమస్ అయ్యారు. ఇక ఆ తర్వాత చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహంతో తిరుగులేని నేతగా ఎదిగారు. తొలుత ఎమ్మెల్సీగా, ఆ తర్వాత ఎమ్మెల్యేగా, తర్వాత ఎంపీగా, ఇప్పుడు ఏకంగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్ సత్తా చాటుతున్నారంటే.. అందుకు చంద్రబాబు వద్ద చేసిన శిష్యరికమే కారణమని చెప్పక తప్పదు. రేవంత్ లోని స్పార్క్ ను కనిపెట్టేసిన చంద్రబాబు.. యువకుడిగా ఉన్న రేవంత్ కు ఎమ్మెల్సీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఆ తర్వాత చంద్రబాబు చేయి పట్టుకునే నడిచిన రేవంత్.. టీడీపీలో ప్రత్యేకించి తెలంగాణ టీడీపీలో మోస్ట్ పవర్ ఫుల్ నేతగా ఎదిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో రేవంత్ టీడీపీని వీడినా.. చంద్రబాబు అనుమతి తీసుకున్నాకే పార్టీని వీడారు. ఆ తర్వాతే కాంగ్రెస్ లో చేరారు. ఆపై తెలంగాణ సీఎంగా రేవంత్ ఎదిగిన తీరు అందరకి తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఎక్కడ కనిపించినా.. ఆయనను రేవంత్ ఆప్యాయంగా పలకరిస్తున్నారు. చంద్రబాబు కూడా రేవంత్ అక్కున చేర్చుకుంటున్నారు. ఈ లెక్కన.. జూరిచ్ లో చంద్రబాబు, రేవంత్ లు కలిసి కనిపించిన ఫొటోలో పెద్దగా ఏమీలేదనే చెప్పాలి. సామాన్య జనానికి అయితే అందులో ఏమీ కనిపించలేదు. గురు శిష్యులు మళ్లీ కలిశారు అంటూ అలా ఓ కామెంట్ చేసి.. ఆ ఫొటో చూసి ముచ్చటపడి దానిని వదిలేశారు. అయితే ఏపీలో చంద్రబాబు చేతిలో చావుదెబ్బ తిన్న వైసీపీ అదినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి.. ఇటు తెలంగాణలో రేవంత్ దెబ్బకు పదేళ్ల పాటు సాగిన అధికారాన్ని వదిలేయాల్సిన వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఈ ఫొటో కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. ఎందుకంటే.. 2019 ఎన్నికల్లో జగన్, కేసీఆర్ లు ఒకరికి మరొకరు సాయం చేసుకున్నారని, పలితంగా ఏపీలో జగన్.. తెలంగాణలో వరుసగా రెండో సారి కేసీఆర్ అధికారంలోకి వచ్చారన్న విశ్లేషణలు ఉన్నాయి. 2024లో గురుశిష్యులు చంద్రబాబు, రేవంత్ లు కొట్టిన దెబ్బలకు అటు.జగన్, ఇటు కేసీఆర్ లు ఇద్దరూ అధికారాన్ని వదిలి తమ పాలెస్ లకు పరిమితమైపోయారు. దీంతోనే అలా నవ్వుతూ తుళ్లుతూ చంద్రబాబు,రేవంత్ కలిసి కనిపించిన విజువల్స్ జగన్, కేసీఆర్ లను బాగానే డిస్టర్బ్ చేశాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఇంకా ఏడాది కాలేదు అప్పుడే.. చంద్రబాబు 2029 ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు. అదే సమయంలో తెలంగాణలో ఏడాది పాలనను పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి తర్వాతి ఎన్నికలకు ఏ రీతిన ముందుకెళ్లాలన్న దానిపై అప్పుడే సమాలోచనలు మొదలుపెట్టారు. అంటే.. గురుశిష్యులు ఇద్దరూ ఇప్పుడే ఫ్యూచర్ ప్లాన్ల రూపకల్పనలో నిమగ్నమైపోయారన్న మాట. ఎంతైనా.. రాజకీయాల్లో కొనసాగుతున్న వారికి ఈ పరిణామాలు తెలియకుండా పోవు కదా. చంద్రబాబు, రేవంత్ వ్యూహాల గురించి ఇటు జగన్, అటు కేసీఆర్ లకూ చేరే ఉంటాయి. విడివిడిగా చంద్రబాబు, రేవంత్ లు కొడితేనే జగన్, కేసీఆర్ లకు దిమ్మ తిరిగిపోయింది. ఇక జూరిచ్ లో కలిసినట్లుగా ఎన్నికల క్షేత్రంలోనూ చంద్రబాబు, రేవంత్ కలిసి పనిచేస్తే తమ పరిస్థితి ఏమిటని జగన్, కేసీఆర్ లు వణికిపోతున్నారు..

## జగన్.. సీబీఐ మిలాఖత్. సుప్రీం సాక్షిగా సంచలనం!!



**అమరావతి,జనవరి 22 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని కేసులు నమోదు అయ్యి అప్పుడే 15 ఏళ్లు కావస్తోంది. తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉండగా.. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ అందిన కాడిని దండుకున్నారంటూ.. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ రావు చేసిన ఫిర్యాదుతోనే ఈ కేసు నమోదు అయ్యింది. నేరుగా హైకోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేసిన సీబీఐ.. జగన్ ను అరెస్ట్ చేసింది. ఆ తర్వాత ఈడీ జగన్ పై కేసులు నమోదు చేసింది. 16 నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించిన జగన్.. ఆ తర్వాత బెయిల్ తీసుకుని బయటకు వచ్చారు.2019 ఎన్నికల్లో బెయిల్ ఉండే ఏపీకి సీఎం అయ్యారు. ఈ బెయిల్ ను రద్దు చేయాలంటూ జగన్ పార్టీ తరఫుననే ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన రఘురామకృష్ణరాజు ఏకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం వైసీపీని వీడిన రఘురామ.. టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచి ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా కొనసాగుతున్నారు. రఘురామ వేసిన పిటిషన్ పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ లో రఘురామ ఏమంటారంటే.. జగన్ కేసుల విచారణలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం జరుగుతోందని ఆయన ఆరోపిస్తున్నారు. జగన్ తో సీబీఐ కుమ్మక్కు అయ్యిందని చెబుతున్నారు. ఈ కారణంగానే ఈ కేసు విచారణ ఎన్ని సార్లు వాయిదా పడుతున్నా కూడా సీబీఐ అభ్యంతరం చెప్పడం లేదన్నది ఆయన వాదన. నిజమే మరి.. తాను నమోదు చేసిన కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తి కేసును ఎప్పటికప్పుడు వాయిదా పడేలా చేస్తూ ఉంటే..ఓ విచారణ సంస్థగా దానిని సీబీఐ అడ్డుకోవాలి కదా. సీబీఐ అడ్డుకోలేదంటే..జగన్ తో కుమ్మక్కు అయినట్టే కదా. ఈ లెక్కన రఘురామ ఆరోపణ నిజమే కదా. ఇదే వాదనను సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు రఘురామ తరఫు న్యాయవాది వినిపించారు. అసలు ఈ కేసు విచారణను ఎన్నిసార్లు వాయిదా వేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కేసు విచారణలో ఇప్పటికే ఐదుగురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారని ఆయన గుర్తు చేశారు. ఒకసారి న్యాయమూర్తి బదిలీ అయితే ఏమోలే అనుకోవచ్చు.. రెండో సారి కూడా జడ్జి బదిలీ అయితే కాకతాళీయమే అనుకోవచ్చు.. అదే మూడోసారి కూడా న్యాయమూర్తి బదిలీ అయితే కుట్ర కోణం ఉందనే అనుమానించాలి అంటూ రఘురామ తరఫు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎప్పటికప్పుడు ఈ కేసు విచారణ వాయిదా పడేలా జగన్ వ్యూహాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ వ్యూహాలు తెలిసి సీబీఐ కోర్టుల్లో నోరు మెదపడం లేదని ఆయన ఆరోపించారు. ఈ లెక్కన జగన్ తో సీబీఐ కుమ్మక్కు అయినట్టేనని నిరూపితమైనట్లే కదా అని వాదించారు. ఈ కారణంగా ఈ కేసు సత్వర ముగింపునకు కేసు విచారణను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని కోరారు. అప్పుడే ఈ కేసులో నిందితులకు సకాలంలో శిక్ష పడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా సీబీఐ అభ్యర్థనతో సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది.

# సూర్యారావు ప్రతిభకు సత్కారం



**కాకినాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియలో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ శ్రీ కళావేదిక వారు,వరల్డ్ రైటర్స్ ఫారం,వరల్డ్ పోయెట్రీ అకాడమీ,టి ఏ ఎన్ ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలను అందించారు. విజయవాడ నగరం లో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన యువ కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాకు చెందిన రిటైర్డు పోస్టు మాస్టర్ అలై. డా. తురగా సూర్యారావుకి కవిత–సాహితీ ప్రతిభకు గాను ఆయనకి తెలుగు కీర్తి పురస్కారం అందజేసి దుశ్శాలువాలు, జ్ఞాపికలతో,ఘనంగా సత్కరించారు.దానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ శ్రీ కళావేదిక సీఈఓ అయిన డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శ్రీ శ్రీ కళావేదిక మరింత ముందుకు వెళ్లాలని తురగా సూర్యారావు కోరినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళా వేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రామావతి,ఈశ్వరి భూషణ్,టిపి.సారధి, డాక్టర్ కే ఎన్ రావు దంపతులు (శంఖారావం) పాల్గొన్న ఈ సభలో కాకినాడ నుండి వేదుల శ్రీరామశర్మ (శిరీష) కూడా పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల సాహితీవేత్తలు,కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# మయూరి శ్యామ్ చే అన్న దాన కార్యక్రమం..



**గూడూరు,జనవరి 22 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ వృద్ధులు అందరూ తగు జాగ్రత్తలు తీసుకొని జీవితాన్ని ఆనందంగా గడపాలని , అదేవిధంగా తను చేసే ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ గారి దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

# విస్సన్నపేట పట్టణ పద్మశాలి సేవా సంఘం కాలండర్ ఆవిష్కరణ



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో భావన ఋషి సంబరాలలో భాగంగా పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుడ్డల రాంబాబు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాల గా విస్సన్నపేట గ్రామంలో శ్రీ భద్రావతి సమేత భావన ఋషి సంబరాలను నిర్వహిస్తున్న చరిత్ర ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చెరుకు వెంకటేశ్వరరావు అసోసియేట్ ప్రెసిడెంట్ పి ఎస్ వి సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ చెరుకు వెంకటముత్యం కార్యదర్శి వి శ్రీనివాసరావు జాయింట్ కార్యదర్శి వి వెంకటరామయ్య జాయింట్ సెక్రటరీ జి చెన్నారావు కోశాధికారి ఎల్ పవన్ కుమార్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మనశ్శాంతి లేని జీవితం ముందు బాబులది?



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నాలుగు షాపులు ఒకటి పుట్రేల మూడు విస్సన్నపేటలో ఇప్పటికీ ఏర్పాటు చేయడం జరిగింది. ఏ కొండూరు రోడ్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థిని విద్యార్థులు వెళ్ళు బాటలో ఎం ఎన్ కె రోడ్డు కు పక్కనే అనుమతులు ఇవ్వడం జరిగింది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ప్రశాంతంగా మందు తాగే పరిస్థితి లేదని కొందరు వాపోతున్నారు.సిట్టింగ్ పర్మిట్లు లేకపోవడంతో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు తోపాటు ఖాళీ ప్రదేశాలలో సైతం మద్యం ప్రియులు వినియోగించుకోవడం జరుగుతుంది. దీనివలన విచ్చలవిడిగా ప్లాస్టిక్ బాటిళ్లు గాజు సీసాలముక్కలు వాటర్ ప్యాకెట్ల పౌచ్ లు చిందర వందర గందరగోళం అన్నట్లు ప్రతి చోటా ప్రతి డ్రైనేజీలో కూడా వేస్టేజీ పడవేయటంతో కలుషిత వాతావరణం అలముకుంటుంది. ప్రభుత్వపరంగా బెల్ట్ షాపులు అనుమతి లేకపోయిన ప్రధాన షాపులకు సంబంధించి ఏజెంట్లను పెట్టుకొని గ్రామీణ ప్రాంతాలలో మందు సరఫరా చేస్తున్నట్లుగా పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మార్పీ ధరలకు అందవలసిన బ్రాండ్లు గ్రామీణ ప్రాంతాలలో దూరాన్ని బట్టి ధరలు మారుతున్నాయని మందుబాబులు వాపోతున్నారు. బెల్ట్ షాపులు ఉన్నా లేకున్నా ఎక్కడ ఎవరు ఎప్పుడు మద్యం అమ్మిన ఎమ్మార్పీ ధరలకు నికార్సైన మందు అందితే చాలు అని పలువురు ఆశభవాని వ్యక్తం చేస్తున్నారు.

# బాల వ్యాకరణావధానం చరిత్రాత్మక ఘట్టం



**పోడూరు,జనవరి 22 (వార్తాప్రభ) :** తెలుగు సాహిత్య చరిత్రలో బాల వ్యాకరణావధానం గొప్ప చరిత్రాత్మక ఘట్టమని సహస్రావధాని డాక్టర్ కడిమెళ్ల వరప్రసాద్ అన్నారు. మంగళవారం పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో తెలుగు భాషకు ప్రామాణిక వ్యాకరణంగా పేర్గాంచిన బాల వ్యాకరణం మూల సూత్రాల దారణ అవధానాన్ని పోడూరు మండలం మినిమించిలిపాడు లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ముక్కే హారిక సునాయాసంగా అవధానం నిర్వహించి ఆకట్టుకొంది. ఇలాటి అవధానం అపూర్వమని అభివర్ణించారు. హారిక ను బాల వ్యాకరణావధానినిగా శిక్షణనిచ్చి ప్రోత్సాహించిన ఉపాధ్యాయుడు చల్లా అన్నపూర్ణేశ్వర రావునిమినిమించిలిపాడు గ్రామ సర్పంచ్ శ్రీ రామన వీర్రాజు అన్నపూర్ణేశ్వరావు సేవలను అభినందించారు. అవధానం అనంతరం కళాశాల యాజమాన్యం హారికను, అన్నపూర్ణేశ్వర రావుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామచంద్ర రాజు, ప్రిన్సిపల్ వైవీవీ అప్పారావు, పాలక వర్గ అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, ఆచార్య డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి మహోత్సవాలపై సమీక్ష



**పెడన,జనవరి 22 (వార్తాప్రభ) :** త్వరలో జరుగబోవు బ్రహ్మపురం శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవములు సందర్భంగా మున్సిపల్ పరిధిలో చేయవలసిన కార్యక్రమములపై బుధవారం నాడు సమీక్ష జరిగింది.శానిటేషన్ ఎలక్ట్రిసిటీ వాటర్ సప్లై మొదలగు పనులపై సమీక్షించి ఆ తదుపరి సదరు అధికారులకు పలు అంశములపై పెడన పురపాలక సంఘ చైర్పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 23 వ వార్డు కౌన్సిలర్ ఉమ్మిటి తనూజ మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాలరావు టీడీపీ పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ఉత్సవ కమిటీ బ్రహ్మపురం వారు తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర వేడుకలకు పొందుగల గ్రామ సర్పంచ్

- ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కోటమ్మ కు అరుదైన గౌరవం
- ఢిల్లీ నుంచి సర్పంచ్ కోటమ్మ కు ప్రత్యేక ఆహ్వానం
- ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం అంటూ గ్రామస్తుల ప్రశంసలు











**ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం నాడు పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా దేశం లో అత్యుత్తమ సేవలందించిన గ్రామ పంచాయతీలను గుర్తించి ఆయా సర్పంచుల గొంతుకను ఈ వేదిక ద్వారా వినిపించనున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేయడంతో పాటు, వివిధ రంగాలలో అభివృద్ధి సాధించిన దేశంలోని 1000 గ్రామ పంచాయతీలను గుర్తించి,ఎంపిక చేయగా,ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం పొందుగల గ్రామ పంచాయతీ కి ఈ అరుదైన గౌరవం దక్కడం ఈ ప్రాంతానికే గర్వకారణం. దీనిలో భాగంగానే గణతంత్ర వేడుకలకు అతిధిగా హాజరు కావాలని పొందుగల గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ కు ఆహ్వానం అందింది. వివరాలలోకెళితే...**

**మైలవరం(పొందుగల),జనవరి 22 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలంలోని పొందుగల గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ ఈ నెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కానున్నారు.ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులుగా హాజరు కావాలని గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదు గా కోటమ్మ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకోను న్నారు.మరోవైపు గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సిబ్బంది కోటమ్మ ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం అని ప్రశంసిస్తున్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ 1962 ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు చాలా గ్రామ పంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని చెప్పడం అతిశయోక్తి కాదు.దేశంలో 2 లక్షల 50 వేల గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో ఎన్టీఆర్ జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఉన్న పొందుగల గ్రామ పంచాయతీ ప్రత్యేక గుర్తింపు సాధించుకుంది.ఈ గ్రామంలో షుమారు 6 వేల జనాభా ఉండగా 1200 మందికి పైగా గిరిజనులు ఉన్నారు. ఎస్సి,బీసీ, ఓసి లు ఉన్నప్పటికీ అభివృద్ధిలో మేజర్ పంచాయతీలకు ఆదర్శంగా నిలిచింది. కోటమ్మ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టాక గ్రామపంచాయతీ ప్రగతి పథంలో దూసుకుపోతోంది.ముఖ్యంగా గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు,డొంక రోడ్లు, కాలువలు, చెరువు కట్టలు,స్మశాన వాటికలు, విద్యుత్ వ్యవస్థ వీధి దీపాలు అభివృద్ధి చెందాయి. టాటా ట్రస్ట్ వారి సౌజన్యంతో ఐఓటి సిస్టం ను రాష్ట్రంలో మొదటిగా ఏర్పాటుచేశారు. జల్ జీవన్ మిషన్ నిధులతో రక్షిత మంచి నీటి ట్యాకుల ఏర్పాటుచేసి ఇంటింటి కి మంచినీటి కుళాయిలు అందించారు.తద్వారా ప్రజల అవసరాలకు సరిపడా సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేయడంలో సర్పంచ్ కోటమ్మ కృషి ప్రశంసనీయం అని చెప్పాలి.గ్రామంలో పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.తడి చెత్త పొడి చెత్తను వివిడిగా సేకరించి సంపద కేంద్రానికి తరలించి అక్కడ వర్మికంపోస్టు ఎరువును తయారు చేసి పంచాయతీకి ఆదాయం సమకురుస్తున్నారు. ఆరోగ్య సిబ్బంది ద్వారా ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కులమతాలు,పార్టీలకు అతీతంగా ప్రతీఒక్కరికి అందేలా చేస్తున్నారు.గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రచించుకొని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ నిధులు గ్రామ పెద్దల సహకారంతో సంక్షేమం,అభివృద్ధి కి ఇప్పటి వరకు పంచాయతీ కి సుమారు రూ.40 కోట్లు ఖర్చు చేశారు. రక్షిత నీటి సరఫరాలో సైతం పొందుగల ఉత్తమ పంచాయతీ అవార్డును సొంతం చేసుకుని ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలిచింది.పొందుగల గ్రామ పంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంలో సర్పంచ్ కోటమ్మ కృషి అభినందనీయం.

### గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాము- సర్పంచ్ గూగులోతు కోటమ్మ



గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.గ్రామంలో వున్న సమస్యలను గుర్తించి,ప్రణాళికలు సిద్ధం చేసుకుని శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్,ఎంపీ లను కలసి నిధులు మంజూరుకు కృషి చేయడం జరిగింది.భేషజాలకు పోకుండా పార్టీల కు అతీతంగా అందరిని కలుపుకొని, గ్రామ పెద్దల సహకారం, పాలకవర్గం సలహాలు, సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల లో అగ్రభాగాన నిలిపేందుకు తన వంతు కృషి చేస్తున్నాను. దేశంలోనే 2 లక్షల50 పంచాయతీలు ఉండగా వెయ్యి ఉత్తమ పంచాయతీలు గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అందగా అందులో పొందుగల గ్రామ పంచాయతీ కూడా ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పంచాయతీరాజ్ శాఖ వారు నన్ను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన పంచాయతీరాజ్ శాఖ మరియు రక్షణ శాఖ వారికి అలాగే పంచాయతీ అభివృద్ధికి సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజల తరపున సర్పంచ్ కోటమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడ లో యుద్ధ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి..

- ఎయిమ్స్ హాస్పటల్ ను మిలటరీ హాస్పటల్ కు అనుసంధానం చెయ్యాలి..
- ఆంధ్ర ప్రదేశ్ సబ్ ఏరియా కమాండర్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా కు వినతి..
- నెక్స అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు



**విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ సబ్ ఏరియా కమాండర్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా విజయవాడ లోని ఇ.సీ.హెచ్.ఎస్, (మిలటరీ)హాస్పటల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్, జిల్లా నెక్సా అసోసియేషన్ అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు ఆధ్వర్యం లో అజయ్ మిశ్రా కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పుష్పా గుచ్ఛమ్ అందజేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్ మిశ్రా తో శివ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సబ్ ఏరియా కమాండర్ మిలటరీ ఆఫీసు ఇంకా తెలంగాణ రాష్ట్రం హైదారబాద్ లో ఉంది. రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు గడిచినా సబ్ ఏరియా కమాండర్ ఆఫీసు హైదా రాబాద్ లో ఉన్నదున దానిని వెంటనే విజయవాడ కు తరలించాలని ఆయన కోరారు. మంగళగిరి లో ఉన్న ఎయిమ్స్ హాస్పటల్ ను విజయవాడ మిలటరీ హాస్పటల్ కు అనుసంధానం చెయ్యాలనీ ,విజయవాడ లో యన్.సీ.సి, క్యాంటిన్ నడుస్తుంది , దానిని సబ్ ఏరియా క్యాంటీన్ కావాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడ లో యుద్ధ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలనీ,ఆంధ్ర ప్రదేశ్ సబ్ ఏరియా కమాండర్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ ఉమామహేశ్వర రావు, ట్రెజరర్ కె.వి, గుప్తా, ఎస్.ఎస్.ఎస్ రావు, అహ్మద్ ఖాన్, రామానుజ గుప్తా, వి.ఎస్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకు గాజు గ్లాసు గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం

- హర్షం వ్యక్తం చేసిన దాసరి సత్యనారాయణ



**పెడన,జనవరి 22 (వార్తాప్రభ) :** జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గాజు గ్లాస్ గుర్తును కేటాయించడం పట్ల జనసేన పార్టీ సెంట్రల్ కమిటీ కో కన్వీనర్ పెడన నియోజకవర్గ నాయకుడు దాసరి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో వర్షం ప్రకటించారు. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో జనసేన ను చేర్చడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసిన సందర్భంగా దాసరి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కు అభినందనలు తెలిపారు.దాసరి సత్యనారాయణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందనిఅన్నారు.పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుందని చెప్పారు.ఈ క్రమంలో జనసేన గుర్తింపు కలిగిన పార్టీగా నిలిచి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొనడం విశేషమన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయం జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తగ్గి ఎలా నెగ్గాలో నిరూపించారని పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తున్నారని దాసరి పేర్కొన్నారు. జనసేన భవిష్యత్తుకు పునాదులు పడ్డాయని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జాతీయ ఐక్యతకు ముప్పు - కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

**కాకినాడ, జనవరి 22 (వార్తాప్రభ) :** దళిత విభజన/ఎస్సీ వర్గీకరణపై కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జాతీయ ఐక్యతకు పెనుముప్పుగా అభివర్ణించారు. బుధవారం స్థానిక హోటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణనంటూ జరిగితే మన దేశం రెండు ముక్కలవుతుందన్నారు. రాబోయే 20 సంవత్సరాల్లో ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశంగా అవతరించడంఖాయమన్నారు. కారణం ఉత్తర భారతదేశంలో మాదిగలెక్కువగా వుంటారని, దక్షిణ భారతదేశంలో మాలలెక్కువగా ఉంటారని అన్నారు. దళిత విభజన వల్లే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలు ఏర్పాటైందన్నారు. మొన్న అక్కినేని నాగార్జున ఇల్లు కొట్టేస్తోంటే నాకు అయో పాపం అనిపించిందన్నారు. మనసులో చాలా బాధపడ్డానని, ఈ గొడవంతా ఎందుకొచ్చిందో చాలా మందికి తెల్వదన్నారు. దళితుల జోలికి పోబట్టే రాష్ట్రం విడిపోయిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎస్సీ వర్గీకరణపై తన అభిప్రాయం తెలపాలని కాకినాడ నుంచి తానడుగుతున్నానని దీనిపై వెంటనే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగు దేశం పార్టీ పుట్టుకతోనే, దళితులపై అసూయ పడ్డదని, ఒక్కటిగా కలిసివున్న మాల, మాదిగలను ఎలాగైనా వేరు చేయాలని కుట్రలు పన్నారని ఆరోపించారు. అప్పటి కాంగ్రెస్ నేత పర్వతనేని ఉపేంద్ర మాట్లాడిన మాటలు స్వయంగా నేనే



విన్నానన్నారు. సుప్రీం కోర్ట్ 7గురు న్యాయమూర్తులు ఇచ్చింది ఆర్డర్ కాదు, అది డిజార్డర్ అని వ్యాఖ్యానించారు.1994లో కాన్సిరాం ఏపీకి వచ్చి 1700 మండలాల్లో తిరిగారని ఎస్సీ, ఓబిసీలను కలపాలని, ఉత్తరప్రదేశ్ ఫార్ములా ఏపీలో సక్సెస్ చేయాలని ఆశించారన్నారు. కాన్సిరాం రాకతో కొంత మందికి కడుపు మండిందని అప్పుడే వారి మనస్సులో మాల, మాదిగ విభజనకు బీజం పడ్డదన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు దళిత విభజనకు పూనుకోవడం విభజన వాదులను కొందరు ప్రోత్సహించారన్నారు. యుపీ, తమిళనాడు, కేరళలో లేని ఎస్సీ వర్గీకరణపై ఏపీలో ఏక సభ్య కమీషన్ వేయడం తప్పన్నారు. దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానన్నారు. అమృతరావు సత్యాగ్రహం, రైతులు త్యాగాలు, ఎన్నో పోరాటాలు, ఎందరో బలిదానాలు, కాంగ్రెస్ పార్టీ, ఇందిరాగాంధీ కృషి వల్ల విశాఖ ఉక్కు వచ్చిందన్నారు. దీనిపై కార్పొరేట్ల కన్ను పడ్డదని, 25 వేల ఎకరాలు ఉక్కు భూములను అమ్మి, సొమ్ము చేసుకోవాలని అనుకున్నారన్నారు. "ఆకలిగా ఉన్నవాడి చేతికి అరటి పండు ఇచ్చినట్టు వుంది" కేంద్ర ప్రకటించిన 11 వేల కోట్లు సాయమని ఎద్దేవాచేశారు. ఉక్కు ఫ్యాక్టరీని ఐసీయూలోకి నెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని విమర్శించారు. ఐసీయూ నుంచి బయట పడ్డామని సీఎం చంద్రబాబు మెడికల్ బాషలో చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. విశాఖ ఉక్కును సంపూర్ణ స్థితికి తెచ్చే బాధ్యత దావోస్ పర్యటనలో వున్న చంద్రబాబుదేనన్నారు. బ్యాంకుల నుంచి ఒకాయన 45 వేల కోట్లు అప్పులు తెచ్చుకున్నాడని, అప్పు తిరిగి చెల్లించపోతే, NPA లిస్టో వెళ్లిందన్నారు. ఆ పెద్దమనిషి నుంచి కేవలం 450 కోట్లు మాత్రమే వసూలు చేసి, 40 వేల కోట్ల రూపాయలు పైగా రుణ మాఫీ ఎలా చేస్తారు.?? ఏ పద్ధతి ప్రకారం రుణ మాఫీ చేశారని ప్రశ్నించారు. 40 వేల కోట్లు ఎగ్గొట్టినాయనకు మళ్ళీ 10 వేల కోట్లు అప్పులు ఇచ్చేందుకు తయారవుతున్నారని విమర్శించారు. దేశ జనాభాలో 25శాతం వున్న ఎస్సీ, ఎస్టీలకు బ్యాంకులు ఇస్తున్న అప్పుల్లో 1శాతం కూడా ఇవ్వడం లేదని చింతా మోహన్ అన్నారు.

## రోడ్డు భద్రత,నియమాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం.

-ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 22 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగహన ర్యాలీ లో కొండాపూర్ ఆర్ టీ ఓ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్, వెంకటయ్య,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూరహదారి భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత పై అవగహన కలిగి ఉండాలని ,రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని,విద్యార్థులకు చదువుకునే వయసులో రోడ్డు భద్రత అవగహన అంశాలు బోధిస్తే భవిష్యత్తులో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిమాయలు పాటిస్తారు అని, ద్విచక్రవాహనాలు నడిపేప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మీ కోసం మీ ఇంటి వద్ద మీ కుటుంబం ఎదురుచూస్తుంది అనే విషయం గుర్తించుకోవలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.మద్యం తాగి వాహనాలు నడిపి మీ కుటుంబానికి నష్టం చేయవద్దు అని, మిమ్మల్ని చైత్యన్యం చేయడానికే ఈ రోడ్డు భద్రత మాసోత్సవం అవగహన ర్యాలీ నిర్వహించడం జరిగినది అని, డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించి నిర్దేశించిన వేగం మించకుండా వాహనాలను నడపాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి అనగా ఉంటారని,వారి జీవితాలకు భరోసా ఉంటుంది అని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహన దారులు మాత్రమే వాహనాలను నడపాలన్నారు. ద్విచక్రవాహనం నడిపే వారు విధిగా హెల్మెట్ పెట్టుకోవాలని,కార్లు నడిపే వారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవల న్నారు.ఇలాంటి అవగహన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియచేయడం మన బాధ్యత అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్ల కృష్ణ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,చాంద్ పాషా,ఉట్ల దశరథ్,శ్రీనివాస్ చౌదరి, తిరుపతి,నర్సింహ సాగర్,సత్యం గౌడ్,శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలి.

● తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనీ శ్రీ తిరుమలేశ్వరుని కోరుకున్నా... ● కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 22 (వార్తాప్రభ):**శ్రీశ్రీశ్రీ తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని తన కుమారులు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు అందుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,అర్చకులు కార్పొరేటర్ ని ఆలయ ప్రాంగణంలో శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలకాలం సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వరున్ని వేడుకున్నట్లు తెలిపారు.

## శ్రీ విశ్వకర్మ సొసైటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 22 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ , శ్రీ విశ్వకర్మ సొసైటీ క్యాలెండర్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, ఆలయం చైర్మన్ కృష్ణమాచారి, ఆలయం అధ్యక్షులు శేఖర్ చారి, ఉపాధ్యక్షులు యాదగిరి చారి, లక్ష్మణ్ చారి, జనరల్ సెక్రెటరీ సంతోష్ చారి, ఆర్గనైజర్ అశోక్ చారి, బిల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ల రికవరీ!!

● పోగొట్టుకున్న 200 సెల్‌ఫోన్లు అప్పగింత ● సెల్‌ఫోన్ల వాడకంలో అప్రమత్తంగా ఉండాలి ● నిత్యజీవితంలో సెల్ ఫోన్ ఒక భాగంగా మారినది ● మిస్, థెఫ్ట్ అయిన "సీఈఐఆర్ పోర్టల్"లో ఫిర్యాదు చేయాలి ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ల రికవరీ సాధ్యం అవుతున్నది అని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ ప్రజలకు తెలిపారు. ఈ మేరకు బుధవారం సీపీ కార్యాలయంలో 2023 సంవత్సరం నుంచి నేటి వరకు రామగుండం కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 200 మంది బాధితులకు రికవరీ చేసిన ఫోన్లను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..... ప్రజలు మిస్, థెఫ్ట్ అయిన సెల్ ఫోన్ల యొక్క వివరాలను "సీఈఐఆర్ పోర్టల్"లో ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. మొబైల్ ఫోన్ వాడకం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిత్యజీవితంలో సెల్ ఫోన్ ఒక భాగంగా మారింది అని పట్టుమని పది నిమిషాలు కూడా మొబైల్ లేకుండా ఉండలేని పరిస్థితి వచ్చింది అని తెలిపారు. మొబైల్ ఎవరైనా దొంగిలించినా, పొరపాటున పోగొట్టుకున్నా సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన సిసిఎస్ బృందానికి అభినందనలు శుభాకాంక్షలు, తెలిపారు. బాధితులు పోలీస్ శాఖకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, సిసిఎస్ ఇన్ స్పెక్టర్, ఐటీ సెల్ ఇన్ స్పెక్టర్ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న బొమ్మల కొలువు!!

● ఆనందంగా తిలకించిన, అద్భుతంగా అలంకరించిన మహిళలు ● సంస్కృతి, సంప్రదాయాల ప్రతిష్ఠి బొమ్మల కొలువు ● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అర్ధనారీశ్వరుడి అలంకరణ ● సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ రావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**బుధవారం సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ వన్ ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన బొమ్మల కొలువు పలువురిని ఆకట్టుకున్నది. స్థానిక ఇల్లందు క్లబ్ లో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా తెలియజేసే పురాతన పనిముట్లు, అర్ధనారీశ్వరుడి అలంకరణ, సంక్రాంతి పండగ శోభ, పల్లెటూరి వాతావరణం, సమ్మక్క సారక్క జాతర గురించి తెలియజేసే విధంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన డైరెక్టర్ ఆపరేషన్స్ సత్యనారాయణరావు మాట్లాడారు. సంస్కృతి సాంప్రదాయాల కలయిక బొమ్మను కొలువు అని అన్నారు. వేడుకలలో పాల్గొని బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలను అభినందించారు. పిల్లలకు సైతం సంస్కృతి సాంప్రదాయాలు ఈ విధమైన కార్యక్రమాల ద్వారా తెలియజేయాలి అని తెలిపారు. కార్యక్రమంలో శారద బలరాం, హరిని, సునీత, పలు ఏరియాల జిఎంలు లలిత్ కుమార్, వెంకటయ్య, చింతల లక్ష్మీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# పొలిటికల్ బేస్డ్ ఫైనాన్స్ దందాలు!!

● "కోల్ బెల్ట్"లో జోరుగా సాగుతున్న అక్రమ ఫైనాన్స్ ● జంకు లేకుండా నిర్వహిస్తున్న పర్మిషన్ లేని కమీషన్ చిట్టి వ్యాపారాలు ● చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లే మెయిన్ టార్గెట్ ● రాజకీయ నాయకులే ప్రధాన సూత్రధారులు, నిర్వాహకులు ● వేధింపులతో కృంగిపోతున్న, నశించిపోతున్న పేద బతుకులు ● అధిక వడ్డీతో రక్తాన్ని పీలుస్తూ రాక్షసానందం పొందుతున్న ఫైనాన్స్ మాఫియా ● పోలీస్ వ్యవస్థ కొరడా ఝులిపించాలని సర్వత్రా డిమాండ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పొలిటికల్ బేస్డ్ ఫైనాన్స్ దందాలు పడగ విప్పుతూ బుస కొడుతున్నాయి. గిరి గిరి, డైలీ ఫైనాన్స్, మంత్లీ ఫైనాన్స్ తీసుకొని అధిక వడ్డీని కట్టలేక, వారి వేధింపులు భరించలేక క్రుంగి పోతున్నారు చిరువ్యాపారులు, ఆటో డ్రైవర్లు. వివరాల్లోకి వెళితే కోల్ బెల్ట్ ప్రాంతమైన గోదావరిఖనిలో అక్రమ ఫైనాన్స్ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. గిరి గిరి, డైలీ ఫైనాన్స్ కొందరు రాజకీయ నాయకులు నడిపిస్తున్నారు. ఇందులో ఇద్దరు ముగ్గురు లీడర్లు, ప్రజా ప్రతినిధులమని చెప్పుకొని తిరిగి వైట్ కాలర్ నాయకులు సైతం అక్రమ ఫైనాన్స్ దందా నిర్వహిస్తున్నారు. ఏదో ఒక అవసరం కోసం తీసుకున్న అప్పు... వారి పాలిట శాపంగా మారుతోంది. టైంకు గాని డబ్బు తిరిగి ఇవ్వకపోతే వడ్డీ పెంచేసి లెక్కలు మార్చేస్తారు ఫైనాన్సర్లు. తాము చెప్పిన లెక్క ప్రకారం డబ్బు తిరిగి ఇచ్చేంతవరకు నరకం చూపిస్తారు. 5 నుండి 10 పర్సెంట్ వరకు డబ్బులను అప్పుగా ఇస్తున్నారు. బయటకు తెల్ల చొక్కలు వేసుకుని దర్పం చూపించే నాయకులు నరరూప రాక్షసుల్లా మారిపోయి వడ్డీపై వడ్డీ వసూలు చేస్తూ ప్రజల రక్తం తాగుతున్నారు. ప్రజల అవసరాలను పెట్టుబడిగా మార్చుకుని దందాకు తెరలేపి కోట్లు గడిస్తున్నారు. ఇలాంటి వారి దగ్గర ముఖ్యంగా చిరువ్యాపారులు, ఆటో డ్రైవర్లు, టిఫిన్ సెంటర్లో నిర్వాహకులు, మిర్చి బజ్జి కొట్టులు, పేద కుటుంబాలు తప్పనిసరి పరిస్థితుల్లో గిరి గిరి, డైలీ ఫైనాన్స్ తీసుకొని నరక యాతనను అనుభవిస్తున్నారు. పదివేల రూపాయలు అప్పు కావాలంటే 1000 కోత విధించి 9000 ఇస్తారు. వీరి నుంచి రోజుకు 500 చొప్పున ఇరవై రోజుల్లో పది వేలు వసూలు చేస్తున్నారు. మరి కొంతమంది వంద రూపాయలకు నెలకు ఐదు రూపాయల చొప్పున అత్యవసరం ఉంటే పది రూపాయల చొప్పున వడ్డీ వసూలు చేస్తున్నారు. పర్మిషన్ లేని కమిషన్ చిట్టి వ్యాపారులు యదేచ్ఛగా తమ దందాలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేని అక్రమ ఫైనాన్స్ కంపెనీలపై కొరడా ఝులిపించాలని డిమాండ్ సర్వత్ర వ్యక్తం అవుతున్నది. కొన్ని ఏళ్ల కిందట ఫైనాన్స్, గిరిగిరి మాఫియాపై రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ దృష్టి సారించి దాడులు చేసి పలువురిని అరెస్టు చేశారు. కొద్దిరోజుల పాటు స్తబ్దుగా ఉన్న వడ్డీ వ్యాపారులు మళ్లీ తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ బక్కోడి బొక్కలు కనిపించేంత వరకు రక్తాన్ని పీలుస్తూ రాక్షస ఆనందం పొందుతూ కోట్లు గడిస్తున్నారు. మళ్లీ ఇలాంటి అక్రమ ఫైనాన్స్ మాఫియాపై కమిషనర్ ఆఫ్ పోలీస్, ప్రభుత్వం దాడులు జరిపి మాఫియా బారి నుంచి నిరుపేదలను, అవసరానికి అప్పులు చేసిన వారిని రక్షిస్తారని, రక్షించాలని డిమాండ్ వ్యక్తం అవుతున్నది

# చేతిలోని మొబైల్ ఫోనుతో జర జాగ్రత్త!!

● వ్యక్తిగత ఇన్ఫర్మేషన్ సోషల్ మీడియాలో ఉంచవద్దు ● లక్కీ లాటరీ, గిఫ్టుల "ఫోన్ కాల్స్"కి మోసపోవద్దు ● అవగాహనతో సైబర్ క్రైమ్ నేరాలను అరికడదాం ● రామగుండం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. వెంకటరమణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**చేతిలోని మొబైల్ ఫోనుతో జర జాగ్రత్తగా ఉండాలి అని పలు సూచనలను చేశారు రామగుండం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. యం.వెంకటరమణ. ఈ మేరకు బుధవారం గోదావరిఖని సింగరేణి వీటిసి కార్యాలయంలో శిక్షణ పొందుతున్న సింగరేణి కార్మిక వర్గానికి సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆఫీసర్ వెంకటరమణ, కృష్ణమూర్తి పలు సూచనలను చేశారు. వ్యక్తిగత ఇన్ఫర్మేషన్ సోషల్ మీడియాలో ఉంచవద్దు అని తెలిపారు. లక్కీ లాటరీ, గిఫ్టుల "ఫోన్ కాల్స్"కి మోసపోవద్దు అని అన్నారు. ఈజీ మనీ కోసం ఆలోచన చేయవద్దన్నారు. అవగాహనతోనే నేరాలను అరికట్టవచ్చని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అవగాహన సదస్సులో సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు!!

● పథకాల అమలు నిరంతర ప్రక్రియ
● ఆర్జీదారులు ఎప్పుడైనా ధరఖాస్తులు సమర్పించవచ్చు
● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి/ పాలకుర్తి: జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రజలకు తెలిపారు. ఈ మేరకు బుధవారం రామగుండం నగర పాలక సంస్థ, పాలకుర్తి మండల పరిధిలోని 38వ డివిజనులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది అని అన్నారు. ఆర్జీదారులు ఎప్పుడైనా సంబంధిత కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేసామని తెలిపారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం

-డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**నిజాంపేట్ జనవరి 22 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 9వ డివిజన్ నిజాంపేట్ భవ్యస్ క్లబ్ హౌస్, లో 115వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నల్ల పోచమ్మ లో ప్రజా పాలనా వార్డు సభలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని 9వ డివిజన్ కార్పొరేటర్ రజిత రవికాంత్, 15వ డివిజన్ కార్పొరేటర్ గాజుల సుజాత, 20డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్ లతో కలిసి వార్డ్ సభను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం, 9, 10,11వ డివిజన్ లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు 128మంది గుర్తింపు, ఇల్లు స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా 1 ఒక్కరు గుర్తింపు,అదే విధంగా 74 మందికి ఇందిరమ్మ ఇండ్లు, అనంతరం 15వ డివిజన్ లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు 325 మంది గుర్తింపు,ఇల్లు స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా 72 మంది గుర్తింపు,అదే విధంగా 505 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్ఓ ప్రభుదాస్, ఏఈలు గన్న ప్రసన్న, ప్రవీణ్, ఆర్వో రమేష్, వార్డు ఆఫీసర్ లు లోహిత, యశ్వంతి, వెంకట్, శ్రీకాంత్, పవన్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**పేట్ బషీరాబాద్ జనవరి 22 (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కొంపల్లి మున్సిపాలిటీ ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తోడ్పాటునందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించి ప్రత్యేక నిధులతో వారి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని అన్నారు. కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు వల్లెపు అంజయ్య, మంజల వెంకయ్య, వల్లెపు మహేష్, బోసు సుధాకర్, కే.స్వామి, ఎస్.వెంకటేష్, ఓ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికీ ప్రథకాలు అందచేస్తాం -ఎమ్మెల్యే గడ్డం వినోద్...

**బెల్లంపల్లి జనవరి 22 (వార్తాప్రభ)** తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ గ్రామపంచాయతీ, అచలాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అధితులుగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరయ్యారు.

# ఎడిటోరియల్

## జనసేన ఇక దూకుడేనా ?

ఏపీలో టీడీపీ వైసీపీ బలమైన ప్రాంతీయ పార్టీలుగా ఉన్న నేపథ్యంలో మూడవ పార్టీకి స్పేస్ ఏదీ అన్న చర్చ ఉంటూనే ఉంది. అయితే పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించిన తరువాత దశాబ్ద కాలంలో రచించిన వ్యూహాల కారణంగా జనసేన మూడవ పార్టీగా ఏపీ పాలిటిక్స్ లో ఎమర్జ్ కాగలిగింది. జనసేన 2014లో పోటీ చేయలేదు, 2019లో పోటీ చేసినా కూడా అధినేత పవన్ రెండు సీట్లలో ఓటమి పాలు అయ్యారు. పార్టీకి ఒకే సీటు దక్కింది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏడు శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయిఫలితంగా జనసేన 2019లో సాధించిన తాత్కాలిక గుర్తు గాజు గ్లాస్ అయితే అలా దక్కునా మానునా అన్న సందేహాలతోనే అయిదేళ్ల కాలం గడచింది. అయితే జనసేన 2024 ఎన్నికల్లో అనేక వ్యూహాలతో ముందుకు సాగింది. ఎందరు ఏ విధంగా మాట్లాడినా లేక రెచ్చగొట్టినా కూడా విడిగా పోటీ చేయలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ జట్టుని విడవకుండా కూటమిలో చేర్చి తాను లాభపడి ఆయా పార్టీలకూ రాజకీయ లాభం చేకూర్చింది. దాని ఫలితంగానే పోటీ చేసిన 21 సీట్లనూ జనసేన గెలుచుకుంది. అంతే కాదు ఏకంగా 8 శాతం ఓటు షేర్ ని సాధించింది. దాంతో జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ వినిపించింది. ఆ పార్టీకి గాజు గ్లాస్ గుర్తుని శాశ్వతం చేస్తూ ఏపీలో జనసేనను రిజిష్టర్ పార్టీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం ప్రకటించింది. దీంతో జనసేన కూడా ఏపీలో టీడీపీ వైసీపీలతో సరిసమానంగా రాజకీయం చేసేందుకు జనమెరిగిన గుర్తు గాజు గ్లాస్ తో దూకుడు చేసేందుకు మంచి ఆస్కారాన్ని ఈసీ కల్పించినట్లు అయింది. ఇక మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలు పిఠాపురం వేదికగా జరగబోతున్నాయి. ఈ సభలలో పదేళ్ళ పార్టీ రాజకీయ ప్రస్థానం ముగించుకుని పదకొండో ఏట అడుగుపెడుతున్న నేపథ్యాన్ని పూర్తిగా గుర్తు చేసుకుంటారు. సమీక్షించుకుంటారు. అధికారంలోకి జనసేన వచ్చిన తరువాత తొలిసారి జరుగుతునన్ పార్టీ ప్లీనరీ అన్నది ఇప్పటిదాకా ఉన్న ఉత్సాహం అయితే ఇపుడు మరో కొత్త హుషార్ ఆ పార్టీకి దక్కుతోంది అదేంటి అంటే జనసేనకు శాశ్వతంగా పార్టీ గుర్తు. ఇది నిజంగా జనసేన సాధించిన అపూర్వ విజయంగా భావిస్తున్నారు. జనసేన గాజు గ్లాస్ జనాలలో ఉంది. అయితే ఇంతకలం ఫ్రీ సింబల్ కావడం వల్ల జనసేనకు ఇబ్బంది ఏర్పడింది. ఇక మీదట జనసేన సొంత గుర్తుతో పోటీకి దిగవచ్చు. పొత్తులు అన్నవి ఉన్నా లేకున్నా కూడా ఆ పార్టీ జెండా ఎగరవేయగలదు అన్న ధీమాను ఈ గుర్తు కలుగచేస్తోంది. ఏ రాజకీయ పార్టీకి అయినా ఊపిరి ప్రాణమూ గుర్తు మాత్రమే. అటువంటి గుర్తుని సాధించిన జనసేన చాలా ఆత్మ విశ్వాసాన్నే నింపుకుని ప్లీనరీ సభలకు ముస్తాబు కాబోతోంది. రానున్న రోజులలో జనసేన రాజకీయ దూకుడు ఏ విధంగా ఉంటుందో కూడా చూడాల్సిందే అని అంటున్నారు.



విజయవాడ, ఆంధ్రప్రభ కాలనీ 1వ లైన్, అజిత్ సింగ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మడి వెంకట్రావు మాతృమూర్తి ఉమ్మడి వెంకటరమణ దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, బీసీ ఐక్య వేదిక చైర్మన్ అంగడాల పూర్ణచంద్రరావు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్,మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున్ యాదవ్ మరియు మీగడ శ్రీహరి బాబు యాదవ్, బట్టా సాంబశివరావు,కందుల లీలా కృష్ణ తదితరులు **వార్త ప్రభ, విజయవాడ**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బుదవారం ఏపీ సచివాలయం లాబీలో మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్, బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణ చంద్ర రావు, విద్యుత్ శక్తి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు నారుబోయిన శ్రీనివాసులు తదితరులు **-వార్తా ప్రభ, అమరావతి**

## అతిచిన్నది జీవితము




విలువైనది జీవితము
కాదు కాదు కాగితము
శ్రేష్టమైన పనులతో
చేసుకొనుము సార్థకము
అద్దంలాంటి జీవితము
చేసుకోకు పలు ముక్కలు
వహిస్తే నిర్లక్ష్యము
మిగిలేదిక రక్త హస్తము
అపూర్వము,అపురూపము
మలుసుకుంటే అద్భుతము
అవుతుంది ఆదర్శము

మిగులుతుంది ఆనందము
మానవ జన్మ ఉన్నతము
భగవంతుని బహుమానము
చేతులార! చేసుకోకు
ఉప్పెనలా కల్లోలము
అతిచిన్నది జీవితము
కాకూడదు అయోమయము
జాగ్రత్తలు పాటిస్తే
అగునోయ్!స్వర్గధామము

**గద్వాల సోమన్న**
,9966414680

## పంచాయతీ బోర్డు సత్తార్ కుమారుడు పెదహాజీ కుమార్తె వివాహానికి మాజీ మంత్రివర్యులు కాశిరెడ్డి ని ఆహ్వానించిన బైరెడ్డి, చిన్న హాజీ

**కనిగిరి జనవరి 22 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కీర్తిశేషులు సత్తార్ కుమారుడు షేక్ పెద హాజీ మలన్, శ్రీమతి పర్వీన్ ల కుమార్తె నీహా, తెనాలి వాస్తవ్యులు,జనాబ్ సయ్యద్ జిలాని సాహెబ్, శ్రీమతి హాలీమా దంపతుల కుమారుడు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ల వివాహ వేడుకలు శుక్రవారం పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న సందర్భంగా కనిగిరి మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి ని బుధవారం కనిగిరి పట్టణంలోని ఆయన స్వగృహంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత షేక్ చిన్న హాజీ మలన్ లు ఆహ్వాన పత్రికతో వివాహానికి హాజరు కావలసినది గా కోరారు. కనిగిరి నియోజకవర్గంలోని క్రియాశీలక రాజకీయాలలో పామూరు పట్టణానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని వివాహానికి తప్పనిసరిగా హాజరవుతానని మాజీ మంత్రివర్యులు కాశిరెడ్డి తెలిపారని బైరెడ్డి జయరామిరెడ్డి, షేక్ చిన్న హాజీ మలన్ తెలిపారు.



## డంపింగ్ యార్డ్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీషా

**జగ్గయ్యపేట జనవరి 22 (వార్తప్రభ)**పట్టణంలోని డంపింగ్ యార్డ్ విలియంపేటకు ఆనుకొని ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య) గత సమావేశంలో కలెక్టర్ కి డంపింగ్ యార్డ్ స్థలాన్ని మార్చవలసిందిగా కోరి యున్నారు. దానిపై చర్యలు తీసుకొనుటకు భాగంగా బుధవారం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి డంపింగ్ యార్డ్ ను వీలైనంత త్వరగా పూర్తిస్థాయి గ్రీనరీగా మారుస్తామని, ప్రజల్లో కూడా మార్పు రావాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తక్షణమే వాడకం తగ్గించాలని,డంపింగ్ యార్డ్ లో కేవలం తడి చెత్త, పొడి చెత్త లాంటివి మాత్రమే ఉండాలని ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ ను క్లీన్ గా ఉంచేలా చర్యలు తీసుకుంటామని,మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ ను ఉద్యానవంగా మారుస్తామని, ఇప్పటికే స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభి జగ్గయ్యపేట ను పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిపాదించారని అందుకు అనుగుణంగా జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, 14వ వార్డు విలియంపేట కౌన్సిలర్ నకిరకంటి వెంకట్,9 వ వార్డ్ కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు సిపిఎం పార్టీ వినతి పత్రం.

**జగ్గయ్యపేట జనవరి 22 (వార్తప్రభ)**మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను గ్రామానికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రదేశంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారు. దీనితో ఆ ఇళ్ల స్థలాల్లోనికి ఇల్లు కట్టుకోవటానికి ఎవరు ముందుకు రాలేదు. కాబట్టి గ్రామ సమీపంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జగ్గయ్యపేట మండలంలోని త్రాగునీరులో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండటం వలన కిడ్నీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని అందువల్ల కృష్ణ జలాలను శుద్ధిచేసి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు నీరును అందించాలని, మండలంలో గల సిమెంట్ మరియు కెమికల్ ఫ్యాక్టరీలు ఉండటం వలన గాలి కాలుష్యం మరియు భూగర్భ జలాలు రంగు మారుతున్నాయని దీనివల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, షేర్ మొహమ్మద్ పేట ఆటోనగర్ లో ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్నటువంటి ఫార్మా కంపెనీలలో చట్ట ప్రకారం నడపడం లేదని అందువల్ల ఆ ఫ్యాక్టరీ నుండి వచ్చేటటువంటి కాలుష్యం వలన భూగర్భ జలాలు రంగు మారి అనేక రకాల అనారోగ్యాల బారిన ప్రజలు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా కంపెనీల పై తగిన చర్యలు తీసుకోవాలని, షేర్ మహమద్ పేట సాయి నగర్ లో ఇండ్ల పట్టాలు ప్రభుత్వం ఇచ్చింది. వారందరికీ ప్రభుత్వం పక్క గృహాలు, మరుగుదొడ్ల మంజూరు చేయాలని, మండలంలోని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేదని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దీనిని ఆసరా చేసుకొని దళారులు యూరియాను ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని ప్రభుత్వం చొరవ తీసుకుని యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని యూరియాను ఎక్కువ రేటుకు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలి

**- సాగు వ్యయం తగ్గించి, ఆదాయం పెంచే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమ**
**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఇబ్రహీంపట్నం జనవరి 22(వార్తా ప్రభ ప్రతినిధి):-** సాగులో పెట్టుబడి వ్యయం తగ్గించి, ఆదాయం పెంచే లక్ష్యంతో పొలం పిలుస్తోంది పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంతో రైతులను చేయిపట్టి నడిపిస్తోందని... ఆరోగ్యానికి భరోసా కల్పించే ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలని గు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, దాములూరులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఎలా ఉంది? సాగుచేస్తున్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. తాము సాగు చేస్తున్న శెనగ పంట (జేజీ-11) రకం ఎండిపోయి, దిగుబడి చాలా తగ్గిపోతోందని, ఈ నేపథ్యంలో పంట మార్పిడికి నీటి వసతిని దాములూరు పంపింగ్ స్కీమ్ ద్వారా అందించగలిగితే మొక్కజొన్న, జొన్న వంటి పంటలు వేసుకునేందుకు వీలవుతుందని రైతులు అన్నారు. అదేవిధంగా కర్నూలు ఆధోని శనగ రకం (ఎన్‌బీఈజీ 452) అందించాల్సిందిగా కోరారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాసం పెంపకం, గోకులం షెడ్స్, కిసాన్ క్రెడిట్ కార్డు, పశువైద్య శిబిరాల గురించి డా. శైలు మాధురి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భావితరానికి మంచి ఆరోగ్యం అందించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. అదేవిధంగా అగ్రీ కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే నేల, పంటలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందులో భాగంగా బుధవారం దాములూరు ఎంపీయూపీ స్కూల్ 8వ తరగతి విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి శనగ పంటను చూపించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీహెచ్ మధుసూదనరావు, మండల వ్యవసాయ అధికారి డి.శైలజ, గ్రామ వ్యవసాయ సహాయకుడు బి.నరేంద్ర కుమార్ నాయక్, గ్రామ రైతులు తదితరులు హాజరయ్యారు.



## వృద్ధులకు,వికలాంగులకు సేవ చేయడమే నా ధ్యేయం.

**శివ దుర్గ సేవా ట్రస్ట్ చైర్మన్. పంతగాని వెంకటేశ్వరరావు.**

**కలిదిండి జనవరి 23 (వార్తా ప్రభ)** ఈరోజు కలిదిండి మండలం పెదలంక గ్రామంలో శివదుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమం ప్రారంభోత ్సవాన్ని విజయవంతం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవంలో శివదుర్గ సేవా ట్రస్ట్ చైర్మన్ పంతగాని వెంకటేశ్వరావు మాట్లాడుతూ,వృద్ధులకు నివాసం ఏర్పాటు చేసి, వారికి ఆహారం ఏర్పాటు చేయడమే వారిని ఆదుకోవడమే నా ధ్యేయం అని ఆకలితో ఉన్నవారికి గుప్పెడు అన్నం,ఆపదలో ఉన్నవారికి చేతనైన సాయం, బాధలో ఉన్నవారికి చేతనైన సహాయం చేయడమే నా ఉద్దేశమని శివ దుర్గ సేవాట్రస్ట్ చైర్మన్ పంతగాని వెంకటేశ్వరరావు అన్నారు. నిరుపేద వృద్ధులను ఆదుకోవడం నిజమైన మానవత్వం అని అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు.ఏలూరు జిల్లా కలిదిండి మండలం పెదలంక పంచాయతీ పరిధిలో శివ దుర్గ సేవా ట్రస్ట్ పంతగాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న నిరుపేద వృద్ధుల ఆశ్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమాజంలో నిరాదానికి గురైన వృద్ధులను ఆదుకోవడం చాలా అభినందించదగ్గ విషయమనితెలిపారు.శివ దుర్గ సేవా ట్రస్ట్ మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వర రావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అయినాల బ్రహ్మజీ,జాన్ మంగాచార్యులు, ఎజ్రా మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ సామ్యూల్ రాజ్, దుగ్గిరాల శామ్యూల్, దుగ్గిరాల పరమేశ్వరరావు, కోకా రాజు వాతాడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ బోర్డు సత్తార్ కుమారుడు పెదహాజీ కుమార్తె వివాహానికి

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను ఆహ్వానించిన హాజీ బ్రదర్స్**



**కనిగిరి జనవరి 22 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కీర్తిశేషులు సత్తార్ కుమారుడు షేక్ పెద హాజీ మలన్, శ్రీమతి పర్వీన్ ల కుమార్తె నీహా, తెనాలి వాస్తవ్యులు,జనాబ్ సయ్యద్ జిలాని సాహెబ్, శ్రీమతి హాలీమా దంపతుల కుమారుడు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ల వివాహ వేడుకలు శుక్రవారం పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డికి పెద హాజీ మలన్, చిన్న హాజీ మలన్ లు ఆహ్వాన పత్రికతో వివాహానికి హాజరు కావలసినదిగా కోరారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి వివాహానికి ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

**- మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు**



**జగ్గయ్యపేట జనవరి 22 (వార్తప్రభ)**36 వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో హెల్మెంట్ ధరించి ద్విచక్ర వాహనాలతో మోటర్ వెహికల్ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన కూడళ్లలో బైక్ ర్యాలీ ని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు,ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాని మొదట మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపే వాహన చోదకులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని తెలియజేశారు.వాహనాలను నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాని నడుపరాదని ఆయన అన్నారు.ద్విచక్ర వాహనాల పై త్రిబుల్ రైడింగ్ చేయరాదని ఆయన అన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు.ఓవర్ స్పీడ్ తో డ్రైవ్ చేయరాదని,ట్రాఫిక్ రూల్స్ ను తూచా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్,ట్రాఫిక్,ఫైర్ శాఖల కార్యాలయ సిబ్బంది తో పాటు కెవిపి సిమెంట్,మారుతి, బజాజ్,టివియస్,హీరో,హెూండా ,హుండై, యమహా షోరూం ల సిబ్బంది పలువురు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకు వెళ్దాం...

**కార్పొరేటర్ల సమావేశంలోఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ అందరం కలిసి సమన్వయంతో ముందుకు వెళ్దామని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , టిడిపి జనసేన, బిజెపి పశ్చిమ కార్పొరేటర్లు, ఇతర ముఖ్య నేతలతో తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో సుజనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అందరం సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. వైసిపి ఐదేళ్ల అరాచక పాలనలో విసిగిపోయిన ప్రజలు ఎన్డీయే కూటమి కి పట్టం కట్టారన్నారు. ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకొని అధికారుల సమన్వయంతో మిగిలిన నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అందరం కలిసి సమన్వయంతో ముందుకు వెళ్దాం అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మైలవరపు దుర్గారావు, బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పారావు, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ గొర్తి రాధాకృష్ణను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు జనవరి 22 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఈరోజు సాయంత్రం కైకలూరు జర్నలిస్ట్ కాలనీలో ప్రెస్ రిపోర్టర్ గొర్తి రాధాకృష్ణ అస్వస్థతకు గురి కాగా వారి స్వగృహమునకు వెళ్లి పరామర్శించారు.వీటితోపాటు కురెళ్ళ కిషోర్, గొర్తి రవికాంత్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# పీఎం సూర్య ఘర్ మంచి పథకం

## జిల్లాలో విరివిగా వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన కలెక్టర్



**మచిలీపట్నం జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**పీఎం సూర్య ఘర్ ఎంతో మంచి పథకమని జిల్లాలోని ప్రజలు విరివిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో పీఎం సూర్యఘర్ ఇప్పటికే వినియోగించుకుని లబ్ధి పొందుతున్న లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి ఈ పథకం వల్ల వారు పొందిన ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పథకం లబ్ధిదారులు స్థానిక చింతగుంటపాలెం కు చెందిన చోడవరపు ప్రసూన, స్థానిక అరవ గూడెంకు చెందిన లబ్ధిదారుడు కొంపెర్ల సుబ్బారావు ఈ పథకం వల్ల తాము పొందిన ప్రయోజనాలు తెలియజేస్తూ మొదట్లో తమకు కరెంట్ బిల్లులు మూడువేల వరకు వచ్చేవని, అయితే ఈ పథకం కింద సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నాక కరెంటు బిల్లు చాలా తగ్గిందని, ఇంటి అవసరాలకు పోను విద్యుత్తు మిగులు ఉండడంవల్ల మిగులు యూనిట్లకు ఆదాయం కూడా లభిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమల్లో ఉందని, ఈ పథకం కింద బ్యాంకు రుణ సౌకర్యం కూడా లభిస్తుంది అన్నారు. దేశవ్యాప్తంగా కోటి కుటుంబాలకు మాత్రమే ఈ పథకం కింద సబ్సిడీ లభిస్తుందని, కావున ఈ పథకం వినియోగించుకొనుటకు త్వరపడాలని సూచించారు. వివరాల కోసం పీఎం సూర్యఘర్ పథకం జిల్లా నోడల్ అధికారి ఎం.భాస్కరరావు, సెల్ 7780456319 సంప్రదించాలని తెలిపారు. వెండర్స్ శ్రీధర్, భోగేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎన్ సీడీ స్క్రీనింగ్ 3.0 సర్వే ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జనవరి 22 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మండలంలోని అన్ని హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లలో ఎన్ సీడీ స్క్రీనింగ్ 3.0 సర్వేను బుధవారం ప్రారంభించారు. ఈ సర్వే 30 సంవత్సరాలు దాటిన జనాభా లక్ష్యంగా హై బీపీ, షుగరు సంబంధిత పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా రూపొందించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని తెలిపారు. మూలపాడు గ్రామంలో ఆమెతో పాటు మెడికల్ టీమ్ స్క్రీనింగ్ నిర్వహించారు. దాములూరులో ఎంపీడీవో సునీత శర్మ, గుంటుపల్లి, తుమ్మలపాలెం గ్రామాల్లో ఏబీఎఫ్ పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు ఈ పైలట్ సర్వేను గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ ప్రాజెక్టు ప్రజల ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తూ ఆరోగ్య సేవలో ప్రాముఖ్యతను పెంచుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యాధులు, రుగ్మతల వ్యాప్తిని పరిశోధించే వైద్యురాలు స్నేహ సమీరా, ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు గోల్డ్ షాప్ యజమానులకు సీసీ కెమెరాలు గూర్చి అవగాహన సదస్సు.

## పాల్గొన్న టౌన్ సిఐ పి కృష్ణ, టౌన్ ఎస్ఐలు డి వెంకటే కుమార్, ఆర్ శ్రీను.



**కైకలూరు జనవరి 22 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,ఎస్పీ కె. శ్రీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, ఏలూరు డిఎస్పీ శ్రీ శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్ లో దొంగతనాలు మరియు ఇతర నేరాలను నిరోధించాలని ముఖ్య ఉద్దేశంతో కైకలూరు టౌన్ సిఐ పి కృష్ణ మరియు టౌన్ ఎస్ఐలు డి వెంకట్ కుమార్ మరియు ఆర్ శ్రీను లు ఈరోజు కైకలూరు పోలీస్ స్టేషన్ నందు కైకలూరు టౌన్ లో ఉన్న గోల్డ్ షాప్ యజమానులు అందరితో సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి సమావేశమును నిర్వహించినారు.నేర నిరోధంలో సి, సి.టి.వి యొక్క ఉపయోగాల గురించి వివరించి అన్ని గోల్డ్ షాపుల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా కైకలూరు టౌన్ నందు ఒక ప్రాజెక్టు వర్క్ గా కైకలూరు టౌన్ పోలీస్ వారు టౌన్ అంతా కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటుకు గోల్డ్ షాప్ యజమాని యొక్క సహాయ సహకారాలు అందించాలని చెప్పి కోరడమైనది. ఈ కార్యక్రమంలో గోల్డ్ యజమానులు గోల్డ్ షాప్ యజమానులు కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా కైకలూరు టౌన్ ఎన్జీవో కాలనీ నందు డీసీఎన్ రాజు సహకారంతో ఈరోజు రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనది.కైకలూరు టౌన్ పోలీస్ వారు కైకలూరు టౌన్ నందు సీసీ కెమెరాలు ఒక ప్రాజెక్టు వర్కుగా చేయాలని ఉద్దేశంతో ఉన్నందున ప్రజలందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందించి, నేర జరగకుండా ఉండేలాగా కృషి చేయాలని తెలియ చేసినారు.

# వచ్చే ఫిబ్రవరి 26 నుంచి ప్రొఫిషినల్ క్రికెట్ లీగ్




**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వచ్చే ఫిబ్రవరి నెల 26 నుంచి ప్రొఫిషినల్ క్రికెట్ లీగ్ ను హైదరాబాద్ విశాఖపట్నం విజయవాడలో నిర్వహించనున్నట్లు తాత్కలిక చైర్మన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం కొత్తపేటలోని ఓ ప్రవేటు ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రికెట్ ఆరోగ్యానికే కాకుండా సత్సంబంధాలు అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తుందన్నారు. వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ డి.వి.రావు మాట్లాడుతూ ఆసక్తి గల ప్రొఫిషినల్ క్రికెట్ టీమ్ ఏర్పడి ఈ నెల 26 వరకు తమ జట్లను నమోదు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాల కోసం 9180456789 సంప్రదించాలన్నారు. ఈ టోర్నమెంట్కు ఓజోన్ ఆసుపత్రి, గరీబ్ గైడ్ స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా స్పాన్సర్ చేస్తున్నాయన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ రంజిత్కుమార్, డాక్టర్ మధుసూదనరెడ్డి, గుండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా యూనివర్సిటీ 5 వ సెమిస్టర్ ఫలితాలలో జె ఆర్సీ -విశ్వభారతి డిగ్రీ కాలేజీ విద్యార్థులు

## అన్ని గ్రూప్ లలో టౌన్ ఫస్ట్ తో విజయభేరి







**జగ్గయ్యపేట జనవరి 22 (వార్తప్రభ)** స్థానిక జేఆర్సీ- విశ్వభారతి డిగ్రీ కాలేజీ తృతీయ సంవత్సరం విద్యార్థుల 5వ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ టాపర్స్ గాను మరియు అన్ని గ్రూప్ లలో టౌన్ ఫస్ట్ గా నిలిచారు.సి ఎచ్. వెంకట హర్షిని బిఎస్సి కంప్యూటర్ సైన్స్ లో 739/800 మార్కులు. పి గుణశేఖర్ బి ఎస్సి లైఫ్ సైన్స్ లో 810/900 మార్కులు. ఎండీ . అయేషా బి కామ్ కంప్యూటర్స్ లో 498/600 మార్కులు సాధించారు. యూనివర్సిటీ టాపర్స్ గా గణితంలో చింతల మానస 100/100. చుండూరు వెంకట హర్షిని 100/100. ఫిజిక్స్ లో చుండూరు వెంకట హర్షిని 100/100 మార్కులతో నిలిచారు. ఈ ప్రాంతంలో డిగ్రీ విద్యలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అదునాతన నైపుణ్యం కలిగిన, ఉపాధి మార్గాల తో కూడిన శిక్షణ ను అందిస్తున్నట్లు కళాశాల యాజమాన్య ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భముగా యూనివర్సిటీ స్థాయిలో, పట్టణ స్థాయిలో ప్రధమ స్థానం పొందిన విద్యార్థులను యాజమాన్య ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకట రాజీవ్ అభినందనలు తెలిపారు. ఇంతటి అద్భుత విజయం సాధించిన విద్యార్థులకు , అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ -ప్రిన్సిపాల్ కే .ఎన్ రమేష్, జె . తిరుపతి రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుండి రాబోయే డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులకు విరివిగా ఉపాధి మార్గాలను సూచించే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ .ఐ )వంటి నూతన కోర్సులను, నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో మరియు అదునాతన కంప్యూటర్ ల్యాబ్ ని ప్రత్యేకంగా ఏ .ఐ కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భముగా కళాశాల ప్రతినిధులు జూటూరి. వెంకటేశ్వర్లు (అబ్బులు ), వి .వి .ఎల్ . నారాయణ రావు విద్యార్థులను అభినందించారు.భారత గంతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు బహుమతి సత్కార కార్యక్రమం యాజమాన్యం వారి చేతుల మీదుగా నిర్వహించబడును కళాశాల యాజమాన్యం వారు తెలియజేసారు.

# ప్రతి ఏడాది జూన్ మాసంలో కాలువలకు సాగునీరు విడుదల- జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**వచ్చే ఖరీఫ్ సీజన్ కు జిల్లాలో కాలువల డ్రైన్ల నిర్వహణ పనులు ముందుగా చేపట్టుటకు అవసరమైన అంచనాలు రూపొందించి వేసవిలోనే పనులు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులు పంటల సాగుకు ప్రయోజనకరంగా ప్రతి ఏడాది జూన్ మాసంలో కాలువలకు సాగునీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు, ఈలోగా కాలువలు డ్రెయిన్ల లో గుర్రపు డెక్క, తొలగింపు, నిర్వహణ పనులు చేపట్టుటకు అంచనాలు రూపొందించాలని, ఫిబ్రవరి 3 లోగా ఇరిగేషన్ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, తద్వారా ఏప్రిల్ మాసంలోగా పనులు చేపట్టుటకు అనుమతులు, మంజూరులు తీసుకొని మే మాసంలో పనులు చేపట్టి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలు, డ్రైన్లు లో తొలగించిన గుర్రపుడెక్క, తూడు ఒకే చోట వేసి కంపోస్ట్ గా తయారయ్యే విధంగా, దీనిని రైతులు తమ పొలాల్లో వినియోగించుకునేలా చేసినట్లయితే రైతులకు ఫెర్టిలైజర్స్ వ్యయం తగ్గి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ విధంగా చేయగలిగితే రాష్ట్రంలోనే మొట్టమొదటి జిల్లాగా ఉంటుందన్నారు. కాలువల శివారు ప్రాంతాలు, లాకుల వద్ద చేరే గుర్రపుడెక్క, తూడు తొలగించి ఒకచోట వేసి కంపోస్ట్ గా తయారవుటకు దానిని కటింగ్ చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు తెలుపగా, వాటర్ యూజర్స్ సంఘాల పరిధిలో తొలగించిన తూడు ఒకే చోట వేసే విధంగా కటింగ్ చేసే విధంగా చర్యలు తీసుకొనుటకు, తయారైన కంపోస్ట్ అక్కడ రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకొనుటకు గల అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ సూపర్నెంట్ ఇంజనీర్ మోహన్ రావు, డ్రైనేజీ గోపీనాథ్, ఇరిగేషన్ కేఈ డివిజన్ ఈఈ కే. బాబు, కేసి డివిజన్ ఈఈ రవికిరణ్ పాల్గొన్నారు.

# పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ వట్టెం మనోహర్



**జగ్గయ్యపేట జనవరి 22 (వార్తప్రభ)**మున్సిపల్ కౌన్సిలర్ మరియు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వట్టెం మనోహర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి అలాగే మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ముఖ్యమైన ప్రజా సమస్యలు మున్సిపాలిటీ ఆస్తి నష్టం పలు అంశాలపై ఫిర్యాదు చేయడం జరిగింది.ముఖ్యంగా జగ్గయ్యపేట పట్టణంలో అక్రమ లేఔట్లు సుమారు 10 కోట్ల రూపాయల విలువ గల స్థలాలను మున్సిపాలిటీ నష్టపోయింది దీనికి కారణమైన టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ అధికారులు పాలకవర్గం అందరూ దీనికి బాధ్యులని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా జగ్గయ్యపేట పురపాలక సంఘ అధికారులు అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తూ మున్సిపాలిటీకి రావలసిన ఆదాయాన్ని కమ్యూనిటీ స్థలాలను దోచుకుంటున్నారు అని ఉదాహరణగా శాంతినగర్ లోని పుట్ట బజార్ వద్ద ఒక మున్సిపల్ లేఔట్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తి ఆక్రమించి గోడ నిర్మాణం చేశాడని మున్సిపల్ స్థలాలను ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టి వారికి సహకరించడం పై భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించి చర్యలకు పూనుకోవాల్సి వస్తుందని తెలియజేయడం జరిగింది. వీధి కుక్కల సమస్యని రాతపూర్వకంగా ఫిర్యాదులు ఇచ్చినా కూడా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని.జగ్గయ్యపేట పట్టణంలోని డివైడర్ పైన ఉన్న మొక్కలు పెద్దవి కావటం వలన డివైడర్ డ్యామేజ్ అవుతుందని వాటిని తొలగించి కొత్త మొక్కలు గ్రీనరీ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.ముఖ్యంగా చిల్లకల్లు రోడ్డులోని నాలుగు కిలోమీటర్ల మేర గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రోడ్డు డివైడర్ మధ్యలో కంప చెట్లు పిచ్చి మొక్కలు పెరిగి ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని ఫిర్యాదు చేయడం జరిగింది.విలియంపేటలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను తరలించాలని అక్కడ నివసించే ప్రజలకి దుమ్ముధూలి కాలుష్యం వలన అనారోగ్యం బారిన పడుతున్నారని పలుసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది.అదేవిధంగా విలియంపేట వాసులకు ప్రత్యేక స్మశాన వాటికి కూడా కల్పించాలని ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ తరపున తెలియజేయడం జరిగింది. రోడ్డుపై నివసించే ఆవులను బందులు దొడ్డికి తరలించి సంరక్షించాలని కోరడం జరిగింది. గత ఎనిమిది నెలలుగా మున్సిపల్ పార్కులోని వ్యాయామశాల సామాన్లు దెబ్బతిని అక్కడికి వచ్చే ప్రజలు వాడుకోలేకపోతున్నారని చెరువు కట్టపై మొక్కలకు వాటర్ సంరక్షణ చర్యలు లేవని పలు రకాల అంశాలపై చాలాసార్లు మున్సిపల్ చైర్మన్ కు అధికారులకు ఫిర్యాదు చేశామని. ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది భవిష్యత్తులో దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల తరపున ఉద్యమం చేయవలసి వస్తుందని అధికారులు వారి విధులు సక్రమంగా నిర్వహిస్తే ప్రజలు కట్టే ఇంటి పన్నులు నీటి పన్నులకు న్యాయం జరుగుతుందని నిజమైన ప్రభుత్వ సేవ జరుగుతుందని భావిస్తున్నాము అన్నారు.

# జీఏడి ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ముకేశ కుమార్ మీనా



**అమరావతి జనవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్), జీఏడి సేవలు ముఖ్య కార్యదర్శిగా ముకేశ్ కుమార్ మీనా బుధవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన నేపధ్యంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న మీనాను జీఏడి ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేయడంతో ఆయన ఈమేరకు బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా కూడా ఆయన అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు జీఏడి అధికారులు, పలువురు సచివాలయ అధికారులు,ఉద్యోగులు ముకేశ్ కుమార్ మీనాను కలిసి శుభా కాంక్షలు తెలిపారు.

# కైకలూరులో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం.

## పాల్గొన్న పూలరాజీ, కొల్లి బాబి, వీరాబత్తిన సుధా.



**కైకలూరు జనవరి 23 (వార్తా ప్రభ)** "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు "స్వచ్ఛ కైకలూరు" అనే నినాదంతో కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కైకలూరు కోరుకొల్లు రోడ్డులోని ఇరువైపులా పంచాయతీ సిబ్బందిచే మరియు జెసిబి ద్వారా చెత్త తీయిస్తూ,కాలవగట్టు పొడవున శుభ్రం చేయించిన కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు.ఈ సందర్భంగా స్థానికులు, ప్రయాణికులు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఆలోచనలకి, అభివృద్ధికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసును శాశ్వత గుర్తుగా కేటాయించడం హర్షణీయం.

## ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ.



**కైకలూరు జనవరి 22 (వార్తా ప్రభ)** ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం వారు జనసేన పార్టీకి,పార్టీ గుర్తు అయినటువంటి గాజు గ్లాసు కు శాశ్వత గుర్తుగా అరుదైన గౌరవం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వ పాలకులు మా జనసేన పార్టీని ఎన్ని రకాలుగా అవమానించిన మా నాయకుడిని అసెంబ్లీ గేట్ కూడా తాకలేడు అన్నవారు నోరుమూసుకునేలా ఇక్కడ అసెంబ్లీని,అక్కడ పార్లమెంట్ ని శాశించే విధంగా పట్టు విక్రమార్కుడిలా 2024 ఎన్నికలలో కూటమి కోసం కష్టపడుతూ.మా పార్టీ ని 100% స్ట్రైక్ తో నిలిపారు. పోటీ చేసిన 21 ఎమ్మెల్యేలు, 2 ఎంపీలు అన్ని స్థానాలు గెలిచి రాష్ట్రం లోను, కేంద్రం లోను తనదైన రీతిలో గుర్తింపు తెచ్చుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ ఒక మొక్క లా స్థాపించి ఇప్పుడు వృక్షంలా రాబోయే కాలంలో మహా వృక్షంలా చేస్తారని అన్నారు.

# సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).



**జగ్గయ్యపేట జనవరి 22 (వార్తప్రభ)**విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద గల ఏ ం కన్వెన్షన్ హాల్లో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 2025 సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత , డీజీపీ ద్వారకా తిరుమలరావు, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎమ్మెల్యేలు కొలికేలపూడి శ్రీనివాసరావు, గద్దె రామ్మోహన్, యలమంచిలి సుజనా చౌదరి , బొండా ఉమామహేశ్వరరావు,వసంత వెంకట కృష్ణప్రసాద్ తో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తమ పోలీసింగ్ ఇవ్వడానికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.శాసన వ్యవస్థ, పోలీసు వ్యవస్థ కలసి పనిచేస్తే ఏ విధంగా ఉంటుందో అని చెప్పడానికి విజయవాడ పోలీస్ కమిషనరేట్ ఒక నిదర్శనం అన్నారు.ట్రాఫిక్ విషయంలో కూడా మెరుగైన చర్యలతో ట్రాఫిక్ జామ్ కాకుండా, జంక్షన్ల క్రాసింగ్ ల వద్ద ఎక్కువ సమయం పట్టకుండా చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుదన్నారు. పోలీసు శాఖ సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు. ప్రజలను రక్షించడంలో డ్రోన్స్, సీసీ కెమెరాల వంటి నూతన టెక్నాలజీ వినియోగం అవసరం అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయటంలో పోలీసులు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు

- అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రుణ పరిమితి ప్రతిపాదనలు
- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- డీఎల్‌టీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జనవరి 22 (వార్తాప్రభ) :** జిల్లాలో వివిధ పంటల సాగు ఖర్చులకు అనుగుణంగా రైతులకు పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో రైతులు కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్‌టీసీ) సమావేశం బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, బ్యాంకర్లు తదితరులు హాజరుకాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంట దిగుబడి విలువ, రుణ పరిమితి వివరాలను పరిశీలించి.. తదుపరి 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం ముందుంచారు. అదేవిధంగా రైతులు వివిధ పంటల సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట కోతలు తదితరాలకు అయ్యే ఖర్చుల వివరాలను తెలియజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2025-26కు గాను వరికి రుణ పరిమితి రూ. 46 వేలు, మిరప (డ్రై)కు రూ. 1,10,000, మిరప (ఇరిగేటెడ్)కు రూ. 1,15,000, మామిడికి రూ. 42,500, ఆయిల్‌పామ్‌కు రూ. 75 వేలు, పట్టు పురుగుల పెంపకానికి రూ. 60,000 ఇలా వివిధ పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రుణపరిమితిని ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతేడాది కంటే అధిక రుణ పరిమితిని ప్రతిపాదించినట్లు తెలిపారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (రుణ పరిమితి)కి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసేందుకు అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో ఎ.శ్యామ్ మనోహర్, జీఎం ఎ.రంగబాబు, అసిస్టెంట్ ఎల్‌డీఎం ఎం.రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి బి.విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు, పి.నాగేశ్వరరావు, ఎ.అజయ్ కుమార్, పీఎస్ఆర్ ప్రసాద్, ఎం.రాజశేఖర్, ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐవోబీ, యూకో తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## జయమ్మ కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఇద్దరు నేతలకు వినతి పత్రం అందజేత..



**పెనుగంచిప్రోలు,జనవరి 22 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు , సతీమణి జయమ్మ ల అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు మరియు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ కి బుధవారం వినతిపత్రం అందజేసిన పెనుగంచిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే జయమ్మ కు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కూడ మద్దతు తెలిపింది..

## సాగునీటి వ్యవస్థ సమస్యల పరిష్కారానికి కృషి - శాసనసభ్యులు కాగిత, వెనిగండ్ల





**పెడన,జనవరి 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో సాగునీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా ప్రక్షాళన చేస్తుందని పెడన గుడివాడ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వెనిగండ్ల రాము అన్నారు. ఆ దిశగా రైతులకు మేలు చేకూర్చే సాగునీటి సంఘాలను ప్రవేశపెట్టామని అన్నారు. గుడ్లవల్లేరు ఇరిగేషన్ బంగ్లాలో... కౌతవరం డివిజన్ కౌతవరం సెక్షన్ల పరిధిలోని డీసీ చైర్మన్లు నీటి సంఘాల అధ్యక్షులు అధికారులతో బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన సమీక్షా సమావేశంలో వెనిగండ్ల కాగిత పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న డిసి చైర్మన్లు నీటి సంఘాల అధ్యక్షులు ఇరిగేషన్ కాలువలపై జంగిల్ క్లియరెన్స్ డీసిల్ట్ ఇతర సమస్యలను.. ఎమ్మెల్యేలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో లేవనెత్తిన సమస్యలపై... అధికారులతో ఎమ్మెల్యేలు మాట్లాడారు... గత ప్రభుత్వం మాదిరి కాకుండా... రైతాంగ ప్రయోజనాలే తమకు ముఖ్యమంటూ ఎమ్మెల్యేలు రాము కృష్ణ ప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. రాబోవు రోజుల్లో ఇరిగేషన్ వర్కులు.... 100 శాతం కచ్చితత్వంగా జరిగేలా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే... సాగునీటి సంఘాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం రైతాంగ శ్రేయస్సుకు మంచి వ్యవస్థ ప్రవేశపెట్టిందన్నారు. 2022 వరదల్లో రైతుల ఇబ్బందులు గుర్తించి... గ్రామాల్లో పర్యటించినప్పుడు రైతాంగ కష్టాలు చూసి హృదయం తరుక్కుపోయిందని నాటి రోజులను ఎమ్మెల్యే రాము గుర్తు చేసుకున్నారు. ఇరిగేషన్ వర్కులు నామమాత్రంగా చేసి వైకాపా ప్రభుత్వం దోపిడీకే ప్రాధాన్యత ఇవ్వడంతో రైతాంగానికి ఏర్పడిన హృదయ విధారకర దృశ్యాలు మళ్లీ పునరావృత్తం కాకూడదనీ...సమర్థులైన వ్యక్తులను నీటి సంఘాల అధ్యక్షులుగా గెలిపించినట్లు తెలియజేశారు. డబ్బులు సంపాదించుకునే వ్యవస్థలుగా మార్చిన సాగునీటి కాలువలను.... రైతులకు అండగా నిలిచే వ్యవస్థగా కూటమి ప్రభుత్వం మారుస్తుందని ఎమ్మెల్యే రాము పునరుద్ధటించారు. పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా నేను ముగ్గురం కలిసి రైతుల ప్రయోజనాలకె ప్రాధాన్యత నిస్తున్నామని.... సాగునీటి వ్యవస్థలో సమస్యలు తలెత్తితే తమ ముగ్గురులో ఎవరి దృష్టికి తీసుకు వచ్చిన సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సాగునీటి సంఘాలన్నీ సమన్వయంతో పనిచేస్తూ చివరి ఎకరాకు కూడా నీరు అందేలా కృషి చేయాలన్నారు. రైతులపై ఉన్న చిత్తశుద్ధితో సీజన్ కు ముందే సమావేశాలు నిర్వహించి.... కాలువలను ప్రక్షాళన చేస్తున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... గత ఐదేళ్లలో దోపిడీకే వైకాపా ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో... కాలువల నిర్వహణ సరిగ్గా లేక అధ్వాన్న స్థితికి చేరాయన్నారు. కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు పూర్తిగా మారాయని రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా తామంతా పనిచేస్తామని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. రైతాంగ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తామంతా సమన్వయంతో పని చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాబోవు సీజన్ కు సమస్యలు లేకుండా సాగునీటి కాలువ ద్వారా నీరు అందుతుందని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మిల్క్ డైరెక్టర్ అర్జా వెంకట నగేష్ ఇరిగేషన్ ఈ ఇ బాబు మచిలీపట్నం డి ఇ కిరణ్ బాబు డ్రైనేజ్ డి ఇ కుమార్ కౌతవరం డి ఇ శ్రీను ఏఈలు నిర్మల రామ్ తులసి నాగేశ్వరరావు....గుడివాడ పెడన నియోజకవర్గాల పరిధిలోని డిసి చైర్మన్లు మల్లిపెద్ది సుబ్రహ్మణ్య ఆంజనేయులు నల్లమోతు చంద్రమోహన్రావు బొర్ర కాశి వెంకటలక్ష్మి పోతన లక్ష్మీ నరసింహస్వామి నీటి సంఘాల అధ్యక్షులు అత్మూరి వెంకటేశ్వరరావు పెడన గుడివాడ నియోజకవర్గాల కూటమి నాయకులు పరసా వెంకటేశ్వరరావు (చిన్నా )పరస పోతురాజు గూడవల్లి భద్రాచలం వాక శ్రీనివాసరావు జి.శ్రీరామ మూర్తి శ్రీదర్ చంటి బొప్పన సుభాష్ చంద్రబోస్ కృష్ణబాబు వీరమాచినేని శివప్రసాద్ వీరమాచినేని జయరాం పెడన మండల టిడిపి అధ్యక్షుడు చలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ జనసేన పెడన నియోజకవర్గం కన్వీనర్ పంచకర్ల సురేష్ బాబు జనసేన నియోజకవర్గం నాయకుడు నల్లమోతు రఘురామ్ పలువురు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి ఇచ్చేది ఎవరు?



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఆర్ అండ్ బి పరిధిలో చెట్లు నరికివేత కార్యక్రమం కొన్ని నెలలుగా జరుగుతోందని మండల కాంగ్రెస్ కార్యదర్శి పగుట్ల శాంత భూషణం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ కొండూరు పుట్రెల సత్తుపల్లి రెడ్డిగూడెం రహదారులలో సుదీర్ఘకాలంగా నరికివేత కు గురవుతున్నాయని అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## భరోసా ఇచ్చిన దేవినేని అవినాష్





**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** ఏ కొండూరు మండలంలో దాడికి గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన గోపాలపురం ఐదవ వార్డ్ మెంబర్ భూక్య చంటి ని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ వైసీపీ పెద్దలు పరామర్శించారు. రానున్నవి మంచి రోజులని ప్రజలు అన్నీ చూస్తున్నారని మేమున్నామని వైసిపి పెద్దలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మెరుగ నాగార్జున, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్, జగ్గయ్యపేట ఇంచార్జ్ నాగేశ్వరరావు విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి విస్సన్నపేట ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ దంపతులు ,ఏ కొండూరు ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు దంపతులు, ఏ కొండూరు మండలం వైసీపీ మండల అధ్యక్షులు నరెడ్ల వీరారెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న మండల కూటమి నాయకులు



**కృత్తివెన్ను,జనవరి 22 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కరీంశెట్టి చిన్నారి తన కాలుకి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోగా ఆయన స్వగృహమునకు మండల కూటమి నాయకులు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు తదనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన పులపర్తి బుజ్జయ్య సతీమణి అయిన ఆదిలక్ష్మిని కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఇటీవల అకాల మరణం చెందిన సూరగాని బ్రహ్మం తల్లి సూరగాని సుబ్బలక్ష్మి కుటుంబ సభ్యులను మండల కూటమి నాయకులు పరామర్శించి సుబ్బలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తదనంతరం సుబ్బలక్ష్మి తనయుడైన సూరగాని బ్రహ్మం మరియు అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు ఈ పరామర్శల్లో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య బీసీ వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు నిడమర్రు సర్పంచ్ బస్వాని బంగారు రాజు కోమాళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు కూనసాని అశోక్ దాసరి ఆదినారాయణ చిటికినేని మోహన్ రావు బొల్లం అబద్ధం తానా రాంబాబు గుడిశేవ ఏడుకొండలు అంద్రాజు శ్రీను రౌతుల రమేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధికి మరింతగా కృషి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 22 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని, భారీగా నిధులు తెస్తున్నారని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం కాకానీ నగర్ కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, ఆర్.డబ్ల్యుయస్, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన వల్ల గాడి తప్పిన వ్యవస్థల్ని ఆరు నెలల్లో సీఎం చంద్రబాబు సరిదిద్దారన్నారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారని సౌమ్య తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రోడ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు.గ్రామాల మధ్య సరైన రోడ్లు లేక ఐదేళ్లుగా అవస్థలు పడుతున్నారని, మరలా కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో రోడ్ల సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మెలగాలని సౌమ్య పేర్కొన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసి ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేప్పుడు, మంచినీటి పైపులైన్ల నిర్మాణంలోనూ, ఆక్రమణలకు గురైన రహదారులను ఖాళీ చేయించే క్రమంలో పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు.

## బాధితులను పరామర్శించిన ఎస్టీ కమిషనర్ సభ్యుడు



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** ఏ కొండూరు మండలం లో మనస్థాపన తో ఆత్మహత్యాయత్నం చేసిన గిరిజన మహిళా వార్డ్ మెంబర్ భూక్య చంటి ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ ఒడిత్య శంకర్ నాయక్ పరామర్శించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చిత్రలేఖన పోటీలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 22 (వార్తాప్రభ) :** ప్రతి సంవత్సరం జనవరి25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం 2011 వ సంవత్సరం నుంచి నిర్వహిస్తుంది. ఆ కార్యక్రమంలో భాగంగా రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఎన్ లో దరుపాల అధ్యక్షతన ఓటరు దినోత్సవం ఆవశ్యకత అనే అంశంపై విద్యార్థులకు వివరించి అనంతరం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపు రెడ్డి, భాస్కరరావు, పాల్గొని ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జీవశాస్త్ర ఉధ్యాయులు బంధుచోడి రాజశేఖర్, తెలుగు ఉపాధ్యాయులు డి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## మమతల పందిరి సేవా సమితి కుట్టు శిక్షణ కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత అంశం పై అవగాహన సదస్సు





**హనుమాన్ జంక్షన్,జనవరి 22 (వార్తాప్రభ) :** వీరవల్లి గ్రామంలో మమతల పందిరి సేవ సమితి లో కుట్టు మిషన్ నేర్చుకునే నారీ శక్తి మహిళలకు ఆర్థిక అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తరుపున సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగం గా బ్యాంక్ ఖాతాదారులకు ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలకు పరిష్కారాల, సదుపాయం బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా ఖాతాదారులకు ఇంటివద్దనే బ్యాంకింగ్ సేవలు, డెబిట్, క్రెడిట్ కార్డ్స్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ అలర్ట్స్, బర్ నేరాలు,ఓటీపీ లింక్స్,బ్యాంక్ భీమాలు అలాగే డిపాజిట్ స్కాం ల తదితర విషయాలపై మమతల పందిరి సేవ సమితి లో కుట్టు మిషన్ నేర్చుకునే నారీ శక్తి మహిళలకు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ తరుపున కౌన్సిలర్స్ కె రవి, ఎం అజయ్ కుమార్, ఎన్ రమేష్ అవగాహనా కల్పించారు. అలాగే మహిళలకు జీవన ఉపాధి కల్పిస్తూ పది మంది కి ఉపయోగ పడే ఉపాధి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మమతల పందిరి సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో పునుకొల్లు తేజ గోపాలకృష్ణ రాయి, వర ప్రసాద్ రాధిక నాయుడు, అనూష, సత్యమణి, వాణి,ఈశ్వర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ కేంద్రంలో వేంచేసి ఉన్న లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా జరిగిన మహా అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనే ప్రత్యక్షంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించటం జరిగింది.

## జనసేన డైరీని ఆవిష్కరించిన సామినేని ఉదయభాను



**విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన పార్టీ సీనియర్ నాయకులు బుధవారం విజయవాడ జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో గురునానక్ కాలనీలో ఘనంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు స్వామినేని ఉదయభాను చేతుల మీదుగా సెంట్రల్ నియోజకవర్గం సెంట్రల్ జనసేన సీనియర్ నాయకులు పిళ్లా శ్రీకాంత్ రూపొందించిన జనసేన పార్టీకి సంబంధించిన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు స్వామినేని ఉదయభాను మాట్లాడుతూ డైరీ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరి జీవితంలో డైరీ ని రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. రేపటి రోజు ఏమి చేయాలి ఈరోజు ఏమి చేసామో అన్న విషయాలు కచ్చితంగా డైరీ రాసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు ప్రతిరోజు చేయవలసిన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడానికి డైరీ రాయడం చాలా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జనసేన నాయకులు కృష్ణ క్రాంతి కుమార్ దుర్గాప్రసాద్ సంపత్ బెనర్జీ దుర్గారావు శ్రీనివాస్ సాయి నాగు రాము సురేంద్రబాబు ఉమా మహేష్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ గుడివాడలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి : ఎమ్మెల్యే రాము

● ఇంటింటి చెత్త సేకరణకు.. రూ.24 లక్షలతో ఏర్పాటు చేసిన మున్సిపల్ పుష్ కార్ట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే..




**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** స్వచ్ఛ గుడివాడ రూపకల్పన కోసం పురపాలక సంఘం చేస్తున్న కృషిలో ప్రజలు కూడా భాగస్వామ్యులై తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ.24 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 100 పుష్ కార్ట్స్ ను.. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి.. ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ క్రమంలో పుష్ కార్ట్స్ పనితీరు మరియు ఇంటింటి చెత్త సేకరణకు నూతనంగా ప్రవేశపెట్టిన మైక్రో పాకెట్ సిస్టంను కమిషనర్ శ్రీనివాస్.. ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... గుడివాడ అభివృద్ధి, స్వచ్ఛతకు ప్రభుత్వం... పురపాలక సంఘం ఎంత కృషి చేస్తున్న ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఫలితాలు సాధించలేమన్నారు. కొత్త గుడివాడ రూపకల్పనకు రానున్న రోజుల్లో అనేక వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలియచేశారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నేడు ప్రారంభించిన పుష్ కార్ట్స్ ద్వారా మున్సిపల్ సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్.ఎస్. అప్పారావు, పురపాలక సంఘ ఏ.ఈ.లు, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# మోటూరు గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాము

● తరగతుల వారీగా విద్యార్థినీలతో మాట్లాడిన ఎమ్మెల్యే.. సదుపాయాలపై ఆరా.. !





**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** రూరల్ మండలం మోటూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గురుకుల పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. తరగతుల వారీగా తిరుగుతూ విద్యార్థినిలతో నేరుగా మాట్లాడారు... వసతి గృహంలో మెనూ....ఇతర వసతులపై ఎమ్మెల్యే రాము ఆరా తీశారు. డిజిటల్ బోర్డుల ద్వారా అధ్యాపకులు అందిస్తున్న బోధనలను విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు. ప్రతి తరగతి గదికి ఉత్సాహంగా తిరిగిన ఎమ్మెల్యే రాము విద్యార్థినిలతో కొద్దిసేపు ముచ్చటించారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థినిలకు ఎమ్మెల్యే ఆశీస్సులు అందించారు. అనంతరం గురుకులం వసతిగృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.. అక్కడి పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేసి.. పరిస్థితులను చక్కదిద్దాలంటూ ప్రిన్సిపాల్ సంజీవిని దేవినీ సున్నితంగా హెచ్చరించారు. హెల్త్ సూపర్వైజర్ తో మాట్లాడుతూ విద్యార్థినిల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సమస్యలు తలెత్తితే సమీపంలోని మండల పిహెచ్సి వైద్యల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తనిఖీలలో భాగంగా విద్యార్థినీలకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలలో భాగంగా గుర్తించిన పలు అంశాలను.. చక్క దిద్దుకోవాలంటూ ప్రిన్సిపల్ కు ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వసతి గృహాల్లో సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని.. సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, మోటూరు పంచాయతీ కార్యదర్శి పి.జనార్ధన్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, మోటూరు శేషగిరి, కటారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ ధీరజ్ వినీల్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన బిజేపీ నాయకులు..



**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ నాయకులు గుడివాడ డివిజన్ కి కొత్తగా నియమితులైన డిఎస్పి వి ధీరజ్ వినీల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించడం కోసం పౌరుల రక్షణ కోసం శాంతి భద్రతల కోసం గుడివాడ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ కి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, గుడివాడ భారతీయ జనతా పార్టీ ఒకటవ పట్టణ అధ్యక్షులు కే కే డి ప్రసాద్, రెండవ పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, గుడివాడ రూరల్ మండలం అధ్యక్షులు తేజ, సీనియర్ పార్టీ నాయకులు శీలం శంకర్రావు, పల్లపోతు మురళీ, రవి ప్రసాద్, మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి గోపిక, రీటా తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఆర్ లో అక్కినేని 11వ వర్ధంతి







**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు గారి 11వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కళాశాల పాలకవర్గం, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఉన్నంతకాలం వారి గుండెల్లో అక్కినేని చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు, అక్కినేని కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు. గుడివాడ లోని కళాశాలకు భూరి విరాళమిచ్చినందుకు ఆ కళాశాలకు అక్కినేని నాగేశ్వర రావు పేరిట ఏఎన్ఆర్ కళాశాల అని నామకరణం చేసారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అక్కినేని విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులర్పించారు.

**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** ఏఎన్నార్ కాలేజీ ప్రాంగణం లోని ఏఎన్నార్ విగ్రహానికి 11వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో పూలమాలల తో నివాళులు అర్పించారు. మేమందరం ఈ కాలేజీ పూర్వ విద్యార్థులం అయన ఈప్రాంతంలో రు.లక్ష రూపాయలు విరాళమిచ్చి ఈ కాలేజీ కట్టించడం వల్ల అనేక మంది కి విద్యాభివృద్ధి జరిగి, ఎంతో ఉన్నత స్థానం ఈ ప్రాంత వ్యక్తులు అందుకోగలిగారని, ఆయన చరిత్ర ను జిల్లా వాకర్స్ ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వరరావు, కాలేజీ కరస్పాండంట్ అప్పారావు, అధ్యక్షులు కోన రామారావు లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బొప్పన కుటుంబ రావు, మెరుగుమాల శివరామకృష్ణ, అర్జా ప్రసాద్, కొమరోలు రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

**ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** స్వర్గీయ అక్కినేని నాగేశ్వరావు గారు వర్ధంతి సందర్భంగా స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కాలేజీ లో ఆయన విగ్రహం కీ నివాళులు అర్పించిన ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ (వాకర్స్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ) సభ్యులు మరియు జిల్లా వాకర్స్ ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వరరావు, మహిళా క్లబ్ అధ్యక్షురాలు యమ్. దీవెన, సెక్రటరీ వి. ప్రతిమ, ట్రెజరర్ యమ్. కృష్ణ కుమారి, ఎం. రమ్యారెడ్డి లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్, గుడివాడ మొదటి జత నేత్రాల సేకరణ మాటూరి రంగనాధ్ కి కొత్తూరి చిరు సత్కారం..





**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** మంగళవారం సాయంత్రం అమ్మ అపార్ట్మెంట్లో నివసిస్తున్న కోన సాయిబాబు 85.సం గుండెపోటుతో మరణించగా వాసవి క్లబ్ అధ్యక్షులు దేశ వీర వెంకట సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులకు నేత్రదాన విశిష్టతను తెలియజేసి వారి అంగీకారంతో నేత్రదాన ప్రోత్సాహకులు గాదే మోహన్ బాబు గారికి తెలియజేయగా వారు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పటల్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాలో సేకరించారు.

**మాటూరి రంగనాధ్ గారికి కొత్తూరి చిరు సత్కారం.. :** కొత్తూరి లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ చిన్మయఅపార్ట్మెంట్స్ లో మాటూరి రంగనాథ్ గారిని కలిసి బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి క్యాపిటల్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా అభినందిస్తూ దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రంగనాధ్ గారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా నాయకులు గాదె మోహన్ బాబు, ఆర్యవైశ్య ప్రముఖులు చెక్క చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# బరేషన్ కాంగ్రెస్ పార్టీతో దళిత మైనారిటీ వర్గాలకు సమన్యాయం

● పార్టీ ప్రారంభోత్సవంలో అధ్యక్షులు విజయకుమార్ ● పెనుమర్తిలో పార్టీ కార్యాలయం ప్రారంభం





**కాకినాడ రూరల్,జనవరి 22 (వార్తాప్రభ) :** దేశంలో ఉన్న అత్యధిక నిమ్న, దళిత మైనారిటీ సామాజిక వర్గాలకి సమన్యాయం అందించేలా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయకుమార్ (జి ఎస్ ఆర్ కె ఆర్)పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో పార్టీ జిల్లా కార్యాలయాన్ని బుధవారం లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్. క్రిష్టఫర్, ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు, మైనారిటీ,దళిత వర్గాలకు మేలు జరిగేలా తాము కృషి చేస్తామన్నారు. రాజ్యాధికారంలో అత్యధిక స్థానాలు దక్కించుకునేలా ఇప్పటినుంచి కృషి చేస్తామని అన్నారు. కాకినాడలో కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఇదే స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యాలయాలు జిల్లాల వారీగా ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం గ్రామ శివారులో అత్యధిక భారీ జన సమూహంతో ప్రదర్శన నిర్వహించారు. సభలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా దళిత వర్గాలకు న్యాయం జరగటం లేదన్నారు. రాజ్యాధికారంలో బాధితులుగా ఉన్న తమంత ఉంటేనే తమకు తాము న్యాయం చేసుకోగలుగుతామన్నారు. రానున్న ఎన్నికలకు ప్రభుత్వ పథకాలు, ఫలితాలు అందాల్సిన ప్రతి ఒక్కరు పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి క్రిస్టోఫర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభించడం అనంతరం భారీ జన సందోహం మధ్య సభ ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని, ఇదే హుషారుతో ఇదే లక్ష్యంతో మనం ముందుకు వెళ్లి ప్రతి ఒక్క దళిత నిమ్న సామాజిక మైనారిటీ వర్గాలను చేరువ కావాలన్నారు. ప్రభుత్వాల నుంచి రావలసిన పథకాలను అందేలా చేయడం బాధిత వర్గం వైపు నిలబడి వారికి న్యాయం జరిగేలా పోరాటం చేయడానికి ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులుగు నాగేశ్వరరావు, శివకోటి రాము, బెదంపూడి కృష్ణ, కల్దరి కుమారబాబు, పెదరాజు, సివకోటి అన్నవరం, కల్దరి బుచ్చి రాజు, కల్దారి అరున్ కుమార్, దిమ్మల అరుణ్ కుమార్, ఖండ వల్లి లోవబాబు, ఆలపాటి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాచార్య దర్శనం యాత్రను విజయవంతం చేయండి




**కాకినాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** సనాతన ధర్మం కోసం చేసే ధర్మాచార్య దర్శన యాత్రను విజయవంతం చేయండి అని కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు చేతుల మీదగా ధర్మాచార్య దర్శన యాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసరలో ప్రారంభమయ్యే ఈ యాత్ర 48 రోజులపాటు జరగబోయే ఈ యాత్రలో ప్రముఖ పీఠాధిపతులు, స్వామిజీలు,గురుస్వాములు పాల్గొంటారని, ప్రతి హిందు బంధువు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోలేటి శిరీష,అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న సూర్యఘర్ ప్రత్యేక అవగాహన ర్యాలీలు

● గ్రామ, వార్డు సచివాలయం వారీగా నిర్వహణకు ఏర్పాట్లు చేయండి ● విస్తృత జనజాగృతి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** కుటుంబాలకు ఆర్థిక చేయూతకు, పర్యావరణ పరిరక్షణకు మేలుచేసే పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఈ నెల 23వ తేదీన ప్రత్యేక ర్యాలీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పీఎం సూర్యఘర్‌పై కలెక్టర్ లక్ష్మీశ.. వెండర్లు, అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీలోగా మరో 1,100 యూనిట్ల గ్రౌండింగ్‌కు సిద్ధం కావాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు, వెండర్లు సమన్వయంతో పనిచేసి యూనిట్ల ప్రారంభానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలన్నారు. పథకంపై గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా అవగాహన ర్యాలీల నిర్వహణకు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ర్యాలీల్లో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. అదేవిధంగా కాలేజీ, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మానవ హారాలతో పథకంపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు కూడా ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. సచివాలయ సిబ్బందికి పోస్టర్లు, బ్యానర్లు అందజేయాలని ఏపీసీపీడీసీఎల్ అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. పీఎం సూర్యఘర్ కింద ఆదర్శ గ్రామపంచాయతీలుగా ఎంపికైన పరిటాల (కంచికచర్ల), వెల్వడం (మైలవరం)బీ బూదవాడ, ఎస్ఎం పేట (జగ్గయ్యపేట), కంబంపాడు (ఎ.కొండూరు)లో 100 శాతం కనెక్షన్లు ఏర్పాటుకు అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీ మోహన్, ఇన్‌స్టలేషన్స్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు.



గృహనిర్మాణ , సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చే తెనాలి యాదవ సంఘా క్యాలెండర్ ఆవిష్కరణ లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్, తెనాలి యాదవ సంఘం నాయకులు తాడిబోయిన శ్రీనివాస రావు, బ్రహ్మేశ్వర రావు, లక్ష్మీ నారాయణ, వర్మ తదితరులు
-విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :

# వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**అమలాపురం,జనవరి 22 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం పచ్చిగోళ్ళ జనార్ధనరావు కళ్యాణ మండపంలో వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికశఅట్టహాసంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅ తిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు అడ్డగళ్ళ గుప్తా,మండవల్లి మురళీకృష్ణ కుమార్, జిల్లా వి 215 ఎ గవర్నర్ యెండూరి రాఘవ కుమారితో పాటు జిల్లా క్యాబినెట్ టీం హాజరై.నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. 2025 వ సంవత్సరమునకు గాను వాసవి క్లబ్ అమలాపురం అధ్యక్షునిగా వాసవియన్ తట్టవర్తి వి వి ఎస్ ఎన్ ప్రసాద్, కార్యదర్శిగా తాడికొండ మార్కండేయ గుప్తా (బుజ్జి), కోశాధికారిగా తటవర్తి సురేష్ ప్రమాణస్వీకారం చేశారు.

# శ్యామ్ కరెంట్ ఎఫైర్ ఆవిష్కరణ.

**కాకినాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన పోలీసు కానిస్టేబుల్ మెయిన్స్ 6నెలల కరెంట్ అఫైర్స్ కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆవిష్కరించారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ కోచింగ్ మరియు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు, ఛైర్మన్ శ్యామ్ అందిస్తున్న సేవలను ఎస్పీ కొనియాడారు. అడిషనల్ ఎస్పీ యం.జె.వి.భాస్కరరావు మరియు ఎస్బి డిఎస్పీ కోటేశ్వరరావు కూడా శ్యామ్ ఇనిస్టిట్యూట్ను మరియు శ్యామ్ ని ప్రత్యేకంగా అభినందించారు.

**IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE :: VIJAYAWADA**

E.P. No.1692 /2019
in
AOP. No : 242/2014

Between:
M/s . Shriram Transport Finance Company Ltd,
---- DHR
and
Gottumukkala Raghu Rama Raju & another
------ Jdr's

To,
**JDR No.1**
Gottumukkala Raghu Rama Raju,
S/o. Rama Rao, D.No: 42-3/1-42, Rama Krishna Puram, Vijayawa da.
**JDR No.2**
Shaik Jabivullah,
S/o. Mahaboob Subhani,
Age 41 Years, D.No: 76-8/8-12, Ambapuram, Vijayawada, Krishna District-520012

Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble court ordered notice to you and posted the E.P. to 23.01.2025 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on 23.01.2025 at 10.30 A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.

**(By order of the Hon'ble Court)**

**DASARI RAJA SEKHAR,**
**Advocate,**
**Vijayawada**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188